# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 289 | బుధవారం 15-10-2025 | పేజీలు : 12 | వెల-3


## త్వరలోనే ట్రంప్, కిమ్ భేటీ...!



ట్రంప్-కిమ్ మధ్య మరో సమావేశానికి అవకాశం
ఈ నెలాఖరులో ఏపీఈసీ సదస్సు వేళ భేటీకి ఆస్కారం
వేదికగా కొరియా సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్
సంకేతాలిచ్చిన దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి
షరతులతో చర్చలకు కిమ్ సిద్ధంగా ఉన్నారన్న మంత్రి
అమెరికా సైనిక విన్యాసాలపై చర్చిస్తేనే సాధ్యమని వెల్లడి

2లో



# ప్రజానంద..పవనాలు!

సెజ్ రైతులకు న్యాయం
2,180 ఎకరాలు ఇచ్చేలా జీవో
రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు
1551 మంది రైతుల ఆనందం
బోట్లకు రూ.72 లక్షల పరిహారం

2లో

పవన్ కల్యాణ్ నాడు హామీ ఇచ్చారు.. అది నేడు నెర వేర్చారు. కేఎస్ఈజెడ్ (కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి) పరిధిలోని భూములను తిరిగి రైతు లకు ఇప్పించేలా బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. ఆ హామీని డిప్యూటీ సీఎం హెూదాలో నిలబెట్టుకున్నారు. కాకినాడ సెజ్‌కు ఇచ్చిన భూ ముల్లో 2,180 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చి మేలు చేయాలని ఆనాటి ప్రభుత్వం నిర?యం తీసుకొంది. ఈ మేరకు సెజ్‌లో అవార్డు భూము లను తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాలిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్‌కు రుసుములు, స్టాంపు డ్యూటీలు వసూలు చేయవద్దని ఆదేశాలిచ్చారు. దీంతో కాకి నాడ జిల్లా కొత్తపల్లి, తొండంగి మండలాల పరి ధిలో 1551మంది రైతులకు మేలు చేకూరనుంది.

**సెజ్ రైతులకు ఊరట..** కాకినాడ సెజ్ పరిధిలో రైతులకు వెనక్కిచ్చిన భూమి తిరిగి రైతుల పేరున రిజిస్ట్రేషన్ కాక సత మతమవుతున్నారు. దీంతో డిప్యూటీ సీఎం గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ రైతులకు న్యా యం చేశారు. గత ప్రభుత్వంలో కేఎస్ఈజెడ్ భూములపై జీవోనెం.12 విడుదలైనా క్షేత్ర స్థా యిలో రైతులకు మేలు జరగలేదు. దీంతో పిల్లల పెళ్లిళ్లు, చదువుల నిమిత్తం భూములు ఉపయో గపడడంలేదని



# లక్ష కోట్లతో విశాఖకు గూగుల్...

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు
దేశ ఐటీ చరిత్రలోనే ఇది ఒక పెద్ద మలుపుగా అభివర్ణన
ఢిల్లీలో హిస్టారికల్ డీల్
అమరావతికి తిరిగొచ్చిన సీఎంచంద్రబాబు బృందం
గూగుల్ రాకలో ఐటీ మంత్రి లోకేశ్ దే కీలక పాత్రన్న సీఎం
నాడు మైక్రోసాఫ్ట్, నేడు గూగుల్ అంటూ చంద్రబాబు వ్యాఖ్య

2లో

## ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటం



తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు
ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే లిక్కర్ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర
విజయవాడలో మద్యం షాపు ఆకస్మిక తనిఖీ
కొనుగోలుదారులకు ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

2లో

## రేపు రాష్ట్రానికి ప్రధాని మోదీ



కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'
భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న ప్రధాని
13,429 కోట్లతో చేపట్టే 16 ప్రాజెక్టులకు శంకుస్థాపన
మంత్రుల పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు
రేపు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలానికి రాకపోకలు బంద్
శ్రీశైల జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాల దర్శనం

2లో

## మాగంటి సునీత కన్నీళ్లపై డైలాగ్ వార్



కార్యకర్తల సమావేశంలో భర్తను తలుచుకుని కన్నీళ్లు పెట్టిన సునీత
ఆమె పట్ల సానుభూతి ఉందంటూనే.. కన్నీళ్లు పెట్టడమేంటన్న పొన్నం
అధికారం కోసం మహిళ కన్నీళ్లనూ బీఆర్ఎస్ వాడుకుంటోంది: తుమ్మల
భావోద్వేగాలపై విమర్శలా?.. కాంగ్రెస్ నేతలు నీతిమాలినవారు: కేటీఆర్

2లో

## రాష్ట్రం హక్కులను లాక్కుంటారా?



తమిళనాడు మద్యం కుంభకోణం కేసులో ఈడీని మందలించిన సుప్రీంకోర్టు
మద్యం రిటైలర్ అవకతవకలకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర పోలీసులు

2లో



తక్షణమే నిధులు విడుదల చేస్తాం
ఇకనుంచి ప్రతి నెలా రూ.340 కోట్లు
వైద్యశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
నేడు హనుమకొండకు ముఖ్యమంత్రి

## వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మా ణం కోసం తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఒకట్రెండు రోజుల్లోనే నిధులు విడుదలవుతా యన్నారు. వైద్య కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహలు మంగళవారం ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బిల్లుల పెండింగ్ కారణంగా వైద్య కళాశాలల నిర్మాణంలో తీవ్ర జాప్యం నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ద ృష్టిసారించింది. ఇకపై ప్రతినెలా వైద్య, నర్సింగ్ ఆస్పత్రుల నిర్మాణం కోసం రూ.340 కోట్లు క్రమం తప్పకుండా విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వైద్యవర్గాలు తెలిపాయి.

## పోలవరం బనకచర్లను పరిశీలించొద్దు



సీడబ్ల్యూసీ, కృష్ణా గోదావరి బోర్డులు ప్రాజెక్టు ప్రతిపాదనను తిరస్కరించాయి
కేంద్ర జలశక్తి శాఖకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి లేఖ

2లో

# ప్రజానంద..పవనాలు!

## భూముల బదిలీకి ఫీజుల్లేవు

## కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ ఎస్ఈజెడ్ భూ ములను రైతుల పేరున బదిలీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మో హన్ మంగళవారం తెలిపారు. ఈ మినహా యింపు 1899 స్టాంపు చట్టం సెక్షన్9 (1) (ఏ), 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 78 ప్ర కారం అమలుచేస్తారని ప్రభుత్వం తెలిపింద న్నారు. ఈ మినహాయుంపు రైతుల భూమి బదిలీలకు మాత్రమే వర్తిస్తుంది.

**పవన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం** సెజ్ భూములు తిరిగి రైతులకే ఉచి తంగా రిజిస్ట్రేషన్ చేయాలని అధికారిక ప్రకటన వెలువడంపై రైతులు ఆనం దం వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ ఫ్లెక్సీలకు ము మ్మిడివారిపాడు, రావివారిపోడు గ్రామాలతోపాటు పొన్నాడ శివారు మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద సెజ్ రైతులు పాలాభిషేకాలు చేశారు. జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ జ్యోతుల శ్రీని వాస్, తెలగంశెట్టి శ్రీనివాసరావు, పిల్లా శివశంకర్, బాపన్నదొర పాల్గొన్నారు.

**దెబ్బతిన్న బోట్లకు రూ.72 లక్షల పరిహారం**

**గురువారం సభలో హామీ ఇచ్చి.. నెరవేర్చిన పవన్**

కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ మినీహార్బర్ వద్ద దెబ్బతిన్న మత్స్యకారుల బోట్లకు ప్రభుత్వం రూ.72 లక్షల నష్టపరిహారం విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొం ది. నాలుగు రోజుల కిందట డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మత్స్యకారుల సమస్యలు తెలుసుకునేందుకు కాకినాడ వచ్చారు. అక్కడ కలెక్టరేట్‌లో మత్స్యకార ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఉప్పాడ హార్బర్ డిజైన్ లోపం కారణంగా తమ బోట్లు దెబ్బతిన్న విషయాన్ని మత్స్యకారులు ఆయన ద ృష్టికి తీసు కెళ్లారు.

ఉప్పాడలో జరిగే సభకు వెళుతూ విహంగ వీక్షణం ద్వారా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హార్బర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. బోట్లు నష్టపోయిన మత్స్యకా రులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం డిప్యూటీ సీఎం చొరవతో హార్బర్‌లో దెబ్బతిన్న బోట్లకు రూ.72 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు మత్స్యకారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

# లక్ష కోట్లతో విశాఖకు గూగుల్...

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో ఏఐ హబ్ ఏర్పాటు చేయనుండడం తెలిసిందే. ఈ మేరకు గూగుల్ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం నేడు ఢిల్లీలో హిస్టారికల్ డీల్ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం అనంతరం, ఢిల్లీ నుంచి అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. రాష్ట్రానికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ రానుండటంపై వారు హర్షం వ్యక్తం చేశారు. "థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో ముచ్చటించిన చంద్రబాబు, ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం వెనుక ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పోషించిన కీలక పాత్రను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థతో సంప్రదింపులు మొదలుపెట్టి, నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్, 'ఏపీ బ్రాండ్' పునరుద్ధరణతోనే 16 నెలల వ్యవధిలోనే ఇలాంటి భారీ పెట్టుబడులను ఆకర్షించగలిగామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**చరిత్రను మార్చే పెట్టుబడి** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కేవలం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదని, దేశ ఐటీ రంగంలోనే ఒక పెద్ద మైలురాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. "గతంలో హైదరాబాద్ దశ, దిశను మైక్రోసాఫ్ట్ రాక ఎలా మార్చిందో, నేడు ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ అదే పాత్ర పోషిస్తుంది. విశాఖను ఐటీ హబ్‌గా మార్చే మా ప్రయత్నాలలో ఇదొక అతిపెద్ద ముందడుగు" అని చంద్రబాబు అన్నారు.

**గతాన్ని గుర్తుచేసుకున్న సీఎం** ఈ సందర్భంగా తన గతానుభవాలను నేతలతో పంచుకున్నారు. "సుమారు 30 ఏళ్ల క్రితం నేను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు సమాజంలో దానిపై ఇంత అవగాహన లేదు. భవిష్యత్తు అవకాశాలను ఊహించి ప్రణాళికలు అమలు చేస్తే ఎన్నో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పట్లో ముఖ్యమంత్రులు విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందరాలేు లేవు. కానీ నేను దావోస్ వంటి అంతర్జాతీయ సదస్సులకు వెళ్లి, విదేశాల్లో పర్యటించి పరిశ్రమలను రాష్ట్రానికి తెచ్చేందుకు క ృషి చేశాను. ఆ ప్రయత్నాల ఫలితంగానే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలను తీసుకొచ్చి ఐటీకి బలమైన పునాది వేశాం" అని గుర్తు చేసుకున్నారు.

**సామాన్యుడికి ప్రయోజనాలు వివరించాలి**

గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు వస్తాయని చంద్రబాబు వివరించారు. ఈ టెక్నాలజీ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి, ముఖ్యంగా సామాన్యులకు అర్థమయ్యేలా వివరించాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి ద్వారా కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్త ృతంగా అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

# మాగంటి సునీత కన్నీళ్లపై డైలాగ్ వార్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక యుద్ధంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కన్నీరు.. మంటలు రేపుతోంది. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తన భర్త, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని సునీత పెట్టుకున్న కన్నీళ్లు, దీనిపై మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, అందుకు బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ కౌంటర్లతో మంగళవారం ప్రచారం హీటెక్కింది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని ఎత్తి చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల తన నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ నేతలకు సూచించారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ సెంటిమెంట్‌నే నమ్ముకుని ఎన్నికలకు దిగుతోందని, ఈ నేపథ్యంలో మాగంటి గోపీనాథ్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలకు పోవద్దని అన్నారు. అయితే సోమవారం రహమత్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్త ృత సమావేశంలో మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న తీరు.. కాంగ్రెస్ నేతలను ఒక్కసారిగా ఉలిక్కిపడేట్లు చేసింది. దీంతో సునీతతో బీఆర్ఎస్ నాయకత్వం కన్నీళ్లు పెట్టిస్తోందంటూ మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రచారంలో వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, మళ్లీ దోపిడీ చేయడానికి కన్నీళ్లను కూడా వదిలిపెట్టడంలేదని ఆరోపించారు. కన్నీళ్ల ద్వారా అధికారాన్ని మళ్లీ పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

**సునీత అంటే సానుభూతి ఉన్నా..** సునీత అంటే తమకు సానుభూతి ఉందని, కానీ.. అందరి ముందూ ఆమె మైక్ పట్టుకుని ఏడవడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్లలో ప్రజల సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ వాళ్లు.. ఇవాళ మహిళను ఏడిపిస్తూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నికలో ఇతర పార్టీలు అభ్యర్థిని పెట్టేవి కావని, కానీ.. ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందే బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ తీవ్రంగా తప్పుబట్టారు. మాగంటి సునీత భావోద్వేగంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు నీతిమాలిన మనుషులంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఆమె ఆవేదనపై కూడా విమర్శలు చేస్తున్నవారు ఎంత సిగ్గులేనివారో సమాజం చూస్తోందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సునీత భావోద్వేగానికి గురైతే.. దానిపై కూడా కాంగ్రెస్ నేతలు అవాకులు, చవాకులు పేలడం దారుణమన్నారు. ఒక మహిళగా, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ, ఆవేదన ఆమెకు ఉండదా? అని ప్రశ్నించారు. మాగంటి గోపీనాథ్ కుమార్తెపై కూడా అక్రమ ఎన్నికల కేసు పెట్టడం కాంగ్రెస్ పార్టీ నీతిలేని రాజకీయాలకు నిదర్శనమన్నారు.

**మహిళ దుఃఖంపై విమర్శలా?** ఒక మహిళ దుఃఖంపైనా విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులను యావత్ మహిళా లోకం క్షమించదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. భర్తను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో.. నమ్ముకున్న ప్రజల కోసం ప్రజా జీవితంలోకి వచ్చిన తమలాంటి వారిని ఆ వ్యాఖ్యలు ఎంతగానో బాధించాయన్నారు. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజానికి మంత్రులు ఇచ్చే సందేశం ఇదేనా? అని ప్రశ్నించారు. సునీతపై చేసిన వ్యాఖ్యలకు యావత్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని 'ఎక్స్'లో ఆమె డిమాండ్ చేశారు. కమ్మ సామాజికవర్గం మద్దతుతో మంత్రి అయిన తుమ్మల.. అదే సామాజికవర్గానికి చెందిన మహిళ దుఃఖంలో ఉంటే అవమానిస్తారా? అని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ మండిపడ్డారు. సునీతను అవమానించిన మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ వెంటనే ఆమెకు క్షమాపణలు చెప్పాలన్నారు.

**ఇప్పుడు సెంటిమెంట్లు గుర్తొచ్చాయా?: మేడిపల్లి సత్యం**

సిటింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఏకగ్రీవం చేసే సంప్రదాయానికి తూట్లు పొడిచిందే కేసీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్లు.. కేటీఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా? అని ప్రశ్నించారు. కేటీఆర్ డ్రామాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో చెల్లవని, ఆ నియోజకవర్గ ప్రజలు అభివ ృద్ధికే పట్టం కడతారని పేర్కొన్నారు. పీజేఆర్ చనిపోయాక జరిగిన ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఆయన కుమారుడు విష? పోటీ చేస్తే.. బీఆర్ఎస్ తరపున కేసీఆర్ అభ్యర్థిని పెట్టారని, ప్రస్తుతం కేటీఆర్ పక్కన తిరుగుతున్న విష?కు ఆ సోయి కూడా లేదని విమర్శించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే కిష్టారెడ్డి, పాలేరు ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకట్‌రెడ్డి చనిపోయినప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి పెట్టిందని గుర్తు చేశారు.

# రాష్టం హక్కులను లాక్కుంటారా?

రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను లాక్కుంటారా అంటూ ఈడీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. తమిళనాడు మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీని భారత అత్యున్నత న్యాయస్థానం మందలించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను ఈడీ లాక్కుంటుందా? అలా చేయడం సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం కాదా అని ప్రశ్నించింది. మద్యం రిటైలర్ టాస్మాక్‌లో అవకతవకలపై తమిళనాడు పోలీసులు, అవినీతి నిరోధక శాఖ కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నాయి. అయితే ఆయా కేసుల ఆధారంగా ఈడీ కూడా మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. తనిఖీలలో ఆధారాలు లభించినట్లు ఈడీ ప్రకటించింది. ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తుండగా ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని సీజేఐ బీఆర్ గవాయ్ నేత ృత్వంలోని ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడమేంటి? మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీరే వెళ్లి దర్యాప్తు చేస్తారా? అని ప్రశ్నించింది. అలాంటప్పుడు సమాఖ్య వ్యవస్థకు అర్థం ఎక్కడ అని వ్యాఖ్యానించింది. ఈ కేసులో తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్, ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో పోలీసులు కేసు నమోదు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఈడీ టాస్మాక్ కార్యాలయంలో సోదాలు చేసి ఉద్యోగుల మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులను గంటల తరబడి నిర్బంధించారని కోర్టుకు తెలియజేశారు. ఈడీ ఏదైనా ఇతర నేరానికి సంబంధించిన ఆధారాలను గుర్తిస్తే ఆ సమాచారాన్ని సంబంధిత ఏజెన్సీతో పంచుకోవాలని చట్టం చెబుతోందని వాదనలు వినిపించారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ, తమిళనాడు పోలీసులు 47 కేసులు నమోదు చేశారని, ఇంకా అవినీతి కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. సోదాల్లో పెద్ద మొత్తంలో అక్రమ నగదు, నకిలీ పత్రాలు, ఒప్పంద అక్రమాలకు సంబంధించిన ఆధారాలను గుర్తించినట్లు కోర్టుకు తెలిపారు.

# వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!



కాగా, వైద్య ఆరోగ్యశాఖలో కేంద్రం నుంచి వచ్చే నిధులపై ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా పీఎం అభిమ్, జాతీయ ఆరోగ్య మిషన్, 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నిధులను వెంటనే రాబట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రం ఇచ్చే 60% నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 40% నిధులను జమ చేస్తే, వెంటనే వస్తాయని అధికారులు సీఎం ద ృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలు, నర్సింగ్, టిమ్స్ ఆస్పత్రులు, నిమ్స్ ఆస్పత్రి విస్తరణ, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రి నిర్మాణ పురోగతిపై సీఎం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్టులకు ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? ఇంకెంత వెచ్చించాలి? అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం నిలిచిపోకూడదని సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

**సీఎంతో రేవంత్‌తో మీనాక్షి భేటీ** రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)ల నియామక ప్రక్రియ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, ప్రచారం తదితర అంశాలపై ఇరువురూ చర్చించారు. కాగా, సీఎం రేవంత్ బుధవారం హనుమకొండ వెళ్లనున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి స్మారక కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించనున్నారని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# త్వరలోనే ట్రంప్, కిమ్ భేటీ...!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య మరోసారి కీలక సమావేశం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెలాఖరులో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) సదస్సు సందర్భంగా ఈ భేటీ జరగవచ్చని దక్షిణ కొరియా కీలక ప్రకటన చేసింది. ఇరు దేశాల సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్ గ్రామం ఈ చారిత్రక సమావేశానికి వేదిక కావచ్చని అంచనా వేసింది. మంగళవారం పార్లమెంటులో జరిగిన ఆడిట్ సెషన్‌లో ఈ అంశంపై అధికార డెమోక్రటిక్ పార్టీ ఎంపీ యూన్ హు-దుక్ అడిగిన ప్రశ్నకు దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి చుంగ్ డాంగ్-యంగ్ సమాధానమిచ్చారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇరు దేశాల నేతలు చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్‌తో తనకు 'మంచి జ్ఞాపకాలు' ఉన్నాయంటూ ఇటీవల కిమ్ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. దీనిబట్టి షరతులతో కూడిన చర్చలకు కిమ్ సుముఖంగా ఉన్నట్లు అర్థమవుతోందని వివరించారు. ఉత్తర కొరియాపై ఉన్న అణ్వస్త్ర నిర్మూలన డిమాండ్‌ను అమెరికా పక్కన పెడితే చర్చలకు సిద్ధమని గత నెలలో కిమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, దక్షిణ కొరియాతో అమెరికా నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలపై చర్చించేందుకు ట్రంప్ సుముఖత వ్యక్తం చేస్తే ఈ సమావేశం జరిగే ఆస్కారం ఉందని మంత్రి చుంగ్ అభిప్రాయపడ్డారు. "ఇక నిర?యం తీసుకోవాల్సింది ట్రంప్ మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నెలాఖరులో దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌జూ నగరంలో ఏపీఈసీ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ట్రంప్ దక్షిణ కొరియా రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ నేతల పర్యటన ద ృష్ట్యా ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ (పీఎస్ఎస్) ఇప్పటికే భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించింది. జాతీయ గూఢచార సంస్థ, పోలీసు, సైనిక విభాగాలతో కలిసి సమగ్ర భద్రతా చర్యలపై చర్చించినట్లు పీఎస్ఎస్ చీఫ్ హ్వాంగ్ ఇన్-క్వోన్ తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటం

ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర చేసి, ఆ కుట్రలో వైసీపీ నేతలే చిక్కుకున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్‌తో కలిసి విజయవాడలో ఓ మద్యం షాపును మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కొన్ని మద్యం బాటిళ్లను స్కాన్ చేసి, వాటి వివరాలు పరిశీలించారు. తాము కొనుగోలు చేసింది అసలైనదో, కల్తీనో ఈ యాప్ ద్వారా ఎలా తెలుసుకోవచ్చో కొనుగోలుదారులకు వివరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే పారదర్శకమైన మద్యం పాలసీని తీసుకొచ్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలకు తెరలేపారన్నారు. మద్యం కల్తీలో భాగస్వామిగా ఉన్న జనార్దనరావు బయటపెట్టిన వీడియోలో కుట్రకోణం స్పష్టంగా బయటపడిందని తెలిపారు. నెల్లూరులో డీహైడ్రేషన్ కారణంగా, మతిస్థిమితం లేక రోడ్డు పక్కన చనిపోయినవారినీ కల్తీ మద్యం కేసుకు ముడిపెట్టారన్నారు. తాజాగా తిరుపతిలో ఒక వ్యక్తి కళ్లు తిరిగి పడిపోతే చనిపోయాడన్నారని, గుడివాడలో బీరు కొన్న వ్యక్తి గంట తర్వాత వచ్చి గ్యాస్ లేదంటూ హడావిడి చేశారని తెలిపారు. ములకలచెరువులో కల్తీ ఘటన వెలుగులోకి రాగానే ప్రభుత్వం అప్రమత్తమైందని, రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించామని చెప్పారు. కల్తీ మద్యం కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, తప్పు చేసినవారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగిన మద్యం షాపులో మాత్రమే కొనాలని సూచించారు. ఎక్కడైనా అనుమానం కలిగితే తక్షణమే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంలగా ఉన్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో మంత్రి వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించారు. ప్రతి మద్యం షాపులో ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన కల్పించి, ఎక్కువ మందితో డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

# రేపు రాష్టానికి ప్రధాని మోదీ

ప్రధాని మోదీ గురువారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారు. ఢిల్లీ నుంచి ఓర్వకల్లు విమానాశయం చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం చేరుకుంటారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం క్షేత్రాలను దర్శించుకుంటారు. మల్లికార్జునస్వామి, భ్రమరాంబిక దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. శ్రీశైలంలోని ఘంటా మఠంలో పురావస్తు శాఖ ప్రదర్శించిన 21 సెట్ల తామ్ర శాసనాలను, 53 రాగి రేకులను, నాణేలను తిలకిస్తారు. ఆ తర్వాత ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారున ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగమయూరి గ్రీన్‌హిల్స్‌కు చేరుకుంటారు. అక్కడ 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ.13,429 కోట్లతో నిర్మించనున్న 16 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. దేశంలోనే జీఎస్టీ-2.0పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న తొలి సభ ఇది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ప్రముఖ నాయకులు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ సభకు 3 లక్షల మందికి పైగా హాజరయ్యేలా పక్కా ప్రణాళికతో, భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**అందరూ కర్నూలులోనే...** రాష్ట్రంలో మంత్రివర్గం మొత్తం కర్నూలులో మకాం వేసింది. దాదాపు వంద మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాయలసీమ జిల్లాలు సహా ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, టీడీపీ ముఖ్య నేతలు తమకు కేటాయించిన బాధ్యతల్లో నిమగ్నమయ్యారు. మంగళవారం మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, వంగలపుడి అనిత, రాంప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసమీకరణ కోసం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గం నుంచి సభా ప్రాంగణానికి జనాలను ఎలా చేర్చాలి, ఆహారం, తాగునీరు సరఫరా వంటి ఏర్పాట్లపై సమీక్షించారు. కాగా, ఏర్పాట్లపై కూటమి నేతలకు పవన్ కల్యాణ్, లోకేశ్ కాన్ఫరేన్స్ కాల్ ద్వారా సూచనలు చేశారు. అలాగే పీఎం ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్, కర్నూలు కలెక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**సమష్టిగా ప్రధాని సభను జయప్రదం చేద్దాం** ప్రధాని మోదీ పర్యటనను జయప్రదం చేయాలని మంత్రులు, టీడీపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. కర్నూలులోని ప్రభుత్వ అతి?థి గ ృహంలో భారీ జన సమీకరణపై కర్నూలు, నంద్యాల జిల్లాల కూటమి పార్టీల ముఖ్య నాయకులతో మంత్రులు సమావేశం నిర్వహించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. సభకు 4 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూం ద్వారా వాహనాల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు సీమ ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఉన్నారన్నారు.

# పోలవరం బనకచర్ల'ను పరిశీలించొద్దు

పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్)ను పరిశీలించవద్దని కేంద్రాన్ని తెలంగాణ కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా సోమవారం లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి, గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ), గోదావరి, క ృష్ణా? బోర్డులతో పాటు ప్రభావిత రాష్ట్రాలు తిరస్కరించాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-90 (2) ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినందున.. దీని నిర్మాణం, నిర్వహణ, నీటి వినియోగం అన్నీ కేంద్ర పరిధిలోకి వస్తాయని, ఏపీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని గుర్తు చేశారు. అయినా ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ పోలవరం-బనకచర్ల అనుసం?ధాన ప్రాజెక్టును చేపట్టిందని, డీపీఆర్ కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు దిశగా ఏపీ ముందుకెళ్లకుండా కట్టడి చేయాల్సింది కేంద్రమేనని స్పష్టం చేశారు. కాగా, గోదావరి ట్రిబ్యునల్ తీర్పు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల అనుసంధానం చేపడుతోందని.. అందువల్ల గోదావరి నదిని పంచుకునే రాష్ట్రాలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ)ని తెలంగాణ కోరింది. ఈ మేరకు తెలంగాణ ఈఎన్సీ మహ్మద్ అంజద్ హుస్సేన్ లేఖ రాశారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి..

### భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు తీసుకోవాలి..

### ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.



**మహానంది పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలంలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బాణసంచా నిర్వహించే నిర్వాహకులు ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు.అగ్నిప్రమాదాలు చోటుచేసు కోకుండా తగిన భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. మండే స్వభావం ఉన్న పెట్రోలు, అగ్గి పెట్టెలు, ఇతర వస్తువులను అనుమతించరాదన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేయాలని చెప్పారు. దుకాణాల మధ్య నిరిదూరం ఉండాలని పేర్కొన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలిండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మహానందీశ్వరుని సేవలో ప్రముఖుల పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుధీర్ పూజలు చేశారు. వారికి ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కల్లూరు ఎంఆర్‌సిలో ఐఎఫ్‌ఎంఎస్, స్మార్ట్ టీవీ రౌటర్ల అప్‌డేట్

### పోషణ్ మహా కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండల రిసోర్స్ సెంటర్ లో ఐఎఫ్ఎంఎస్ మరియు స్మార్ట్ టీవీలకు సంబంధించిన రౌటర్లను అప్డేట్ చేసే పనిని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులు సిఆర్ఎంటీలు ఎంఐఎస్ , అకౌంటెంట్లు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ సెల్ స్టేట్ అబ్జర్వర్లు ఏసయ్య మరియు ప్రభాకర్ పాల్గొని అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.

**అంగన్‌వాడీ పోషణ్ మహా కార్యక్రమం:** అదేవిధంగా, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జరుగుతున్న 8వ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము, పసిపిల్లలకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కోఆర్డినేటర్ అనురాధ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనూష, చోటేమా, నాగేశ్వరి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### 12 వార్డు టిడిపి సీనియర్ నాయకులు గాలి చంద్రశేఖర్ ఆహ్వాన మేరకు అల్పాహార విందుకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల పట్టణంలోని 12 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకుల గాలి చంద్రశేఖర్ ఆహ్వాన మేరకు వారి స్వగృహం నందు ఈరోజు ఉదయం అల్పాహార విందుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి యువ నాయకులు ఎన్ ఎండి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్, జనసేన నాయకులు మరాచు గురు బాబు, దేవ నగర్ టిడిపి నాయకులు కాజా మొహమ్మద్దీన్, చాంద్ బాషా,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మోదీ సభకు తరలిరండి

## మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు

### నన్నూరు ప్రధాని భారీ సభ విజయవంతంపై పాణ్యంలో కూటమి నాయకుల సమీక్ష



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నన్నూరు రాఘమయూరిలో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

మంగళవారం మాధవి నగర్‌లోని పాణ్యం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అధ్యక్షతన కూటమి పార్టీల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మండల, గ్రామ స్థాయి, అర్బన్ వార్డుల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి మోదీ సభను విజయవంతం చేయాలని కోరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు:** ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గౌరు వెంకట రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తమూల అశోక్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే యం ఎస్ రాజు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు, బీజేపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సోమశేఖర రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రామాంజనేయులు, మంజునాథ్, సుబ్బయ్యతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి.



### దేవాళయాల జోలికి వెళ్ళకండి . ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జోక్యం తో రైల్వే స్టేషన్ సమీపంలో సద్దుమణిగిన ఆలయాల సమస్య .

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ప్లీజ్ హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, ఆలయాల జోలికి వెళ్ళకండి, ఎవరూ ఫిర్యాదు చేయకున్నా ఆలయాల పైకప్పు ఎలా తొలగిస్తారు, బాటసారులకు ఇబ్బంది లేకుండా ఉన్న వేతనాలను సమూహా ఆలయాలు తొలగించాలని మీకు ఆలోచన ఎందుకు వచ్చింది, దేవుళ్ళకు నిత్యం సేవచేసే ప్రభుత్వ ఉద్యోగి టీచర్ నారాయణను రైల్వే స్టేషన్ లో ఒక రోజంతా ఎలా నిలరేదిస్తారు, అంటూ రైల్వే అధికారులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా క్లాస్ పీకారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎం ఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బ ృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు. ఉన్నట్టుండి నంద్యాల రైల్వే డివిజనల్ ఓ అధికారీ ఇక్కడ ఈ ఆలయాల గోల ఎలా, వెంటనే వాటిని తీసివేయండి అంటూ నంద్యాల రైల్వే పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం, సోమవారం రాత్రి ఆలయాల పర్యవేక్షకుడు నారాయణను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని ఆలయాలపై ఉన్న రేకులు ఉటాహుటిన తొలగించారు. ఇది తెలుసుకున్న నూనెపల్లి, మూలసాగరం, రైల్వే స్టేషన్ ప్రాంతం లోని కాలనీల ప్రజలు, హిందూసంఘాల ప్రతినిధులు సుమారు మూడు వందల మంది ఆలయాల వద్దకు చేరుకొని ఎవరికీ ఇబ్బంది లేని మా ఆలయాలు



ఎందుకు తొలగిస్తున్నారని రైల్వే పోలీసులు, అధికారులతో వాదనకు దిగారు. రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. పి.నవీన్ గౌడ్, చింతలపల్లి వాసు తదితరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్య తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, దేశ ప్రధాని నంద్యాల జిల్లాకు వస్తున్న సమయంలో ఇలాంటి సరైనవి కాదని, భక్తుల మనోభావాలు కాపాడాలని, తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని కోరడంతో రైల్వే అధికారులు వెనక్కు వెళ్లడంతో సమస్య సద్దుమణిగింది. దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, చింతలపల్లి వాసు, శేష సాయి, రంగస్థల కళాకారుడు శివరామిరెడ్డి, కన్నయ్య, బసవరాజు, రాం ప్రసాద్, నాగదీప్, నాగభూషణం, చందు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు చెప్పారు.





## “ఆడపిల్లలను రక్షిద్దాం, చదివిద్దాం”

### - జిల్లా మాస్ మీడియా అధికారి ప్రకాశ్ రాజు

### అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన ర్యాలీ




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం (14.10.2025) “అంతర్జాతీయ బాలికా దినోత్సవం” సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా మాస్ మీడియా అధికారి ప్రకాశ్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థినులు ‘బేటి బచావో – బేటి పడావో’ నినాదాలు, పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాశ్ రాజు మాట్లాడుతూ, వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లింగ నిష్పత్తి అసమతుల్యత వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఆడపిల్లలు చదువుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి, ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవచ్చన్నారు. “ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం” అని పిలుపునిచ్చారు. స్త్రీ, పురుషులు సమానమేనని, అన్ని రంగాల్లో స్త్రీలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, లీగల్ కన్సల్టెంట్ సుమలత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయం లో టీడీపీ నేతల సమావేశం

### సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ నాగరాజు, ఎం.ఎల్.ఏ వెంకటేశ్వర ప్రసాద్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు సమయం సమీపిస్తుండటంతో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు... ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు నగరంలోని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎం.ఎల్.ఏ వెంకటేశ్వర ప్రసాద్ సమావేశమయ్యారు.. సమావేశంలో భాగంగా నన్నూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహించే మోదీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, భద్రత ఏర్పాట్ల పై చర్చించారు...ఈ సందర్భంగా వారు మోదీ బహిరంగ సభకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో కే.డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష?, వెంకటరాముడు, టీడీపీ నాయకులు ,కార్యకర్తలతో పాటు పలు కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు...



## శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పై ఉప ముఖ్యమంత్రి తో సమీక్షా సమావేశం

**శ్రీశైలం ప్రతినిధి 14(** శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమీక్షా సమావేశంఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, దశల వారీగా అభివృద్ధి ప్రణాళికలపై సమగ్ర సమీక్ష శ్రీశైలం ఆలయం పరిసర ప్రాంతాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధి కొరకు అటవీ శాఖ అభ్యంతరాలు తదితర అంశాలు, విస్తరణపై చర్చసమీక్షా సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, అటవీ శాఖ ఉన్నతాధికారులు. శ్రీశైలం అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌లో రహదారులు, వసతి గృహాలు, పార్కింగ్, భక్తుల సౌకర్యాలు, పర్యాటక మౌలిక సదుపాయాలపై దృష్టి ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, అటవీ శాఖ అనుమతులపై సమగ్ర సమీక్ష ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో భవిష్యత్తు లో శ్రీశైల క్షేత్ర మాస్టర్ ప్లాన్ పై ఫోకస్... మాస్టర్ ప్లాన్ కు సంబందించిన సమగ్ర సమాచార నివేదిక ను రేపు శ్రీశైలం రానున్న ప్రధాని మోడీ కి సమర్పించే ఆలోచన లో అధికారులు.

# ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ డిజిపి .





**పల్లె వెలుగు శ్రీశైలం.** అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిపి ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, శివాజీ సూర్తి కేంద్రం ,గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ ఐపీఎస్, ఈగల్ టీం ఐజీ ఆకే. రవిక ృష? ఐపీఎస్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్, అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్, ఏ ఎస్ పి ఎం.జావలి ఐపీఎస్, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పాల్గొన్నారు.

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి.



**హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము.**

**వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం.**

**సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు.**

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని క ృషా?జలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన.

హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు క ృషా?జలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు క ృష?మ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివరి?ంచారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వరకు ఈ బ ృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులు అన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరుస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 400 కిలోమీటర్ల నుంచి 554 కిలోమీటర్ల వరకు అంటే అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, అక్కడ నుంచి తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు అతి త్వరలో నీరు తీసుకెళ్లాలనేది ముఖ్య మంత్రి ఆశయంగా రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా రాయలసీమను రతనాల సీమ చేయాలని కూటమిలోని తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ లు క ృత నిశ్చయంతో ఉన్నట్లు మంత్రి మరోసారి చెప్పారు. ఈసమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్



**హొళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 14** ఆలూరు లో టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమన్వయ కమిటీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థిక బలహీన వర్గాల, చేనేత మరియు జోళి శాఖ మంత్రి వర్యులు సవితను,రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబునీ,రాష్ట్ర వాల్మీకికార్పొరేషన్ చైర్మన్ కపట్రాల బొజ్జమ్మ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు హొళగుంద టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన మంత్రినీ, కూటమి నాయకులను శాలువ వేసి పూలమాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీరన్న గౌడ, ఈడిగ రాజేంద్ర గౌడ్,బిజెపి పోంపాపతి, దుబ్బ ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫైలేరియా పై ఈర్నపాడు లో సర్వే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 14** : ఫైలేరియా ( బోదకాలు ) పై వైద్య సిబ్బంది సర్వే ప్రారంభించారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో మంగళవారం ఫైలేరియా సర్వేను చేపట్టారు. ఇంటింటా సర్వే నిర్వహించి గ్రామంలో 300 మందికి రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ రక్త పరీక్షల నమూనాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలిస్తారు. వీరిలో ఎవరికైనా ఫైలేరియా ఉన్నట్లు నిర్ధారణ అయితే తర్వాత నివారణ చర్యలు చేపడతారు. ఫైలేరియా అన్నది దోమల ద్వారా వ్యాపించే పరాన్న జీవి నెమటోడ్ల వల్ల ( గుండ్రని పురుగులు ) వల్ల వచ్చే ఒక ఇనాక్షన్. దీనినే లింపాటిక్ ఫైలేరియా అని కూడా అంటారు. ఇది ఒక నిర్లక్ష్యం చేయబడిన ఉష? మండల వ్యాధి. ఈ వ్యాధి వల్ల తరచుగా ఎలిఫెంట్ అసిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇందులో సోష రస వ్యవస్థకు నష్టం జరుగుతుంది. కారణం: దోమకాటు ద్వారా సంక్రమించే ఫైలేరియా పురుగులు. వ్యాప్తి: ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుట్టినప్పుడు ఆ దోమ వేరే వ్యక్తిని కు ట్టినప్పుడు పురుగులు కొత్త వ్యక్తి రక్త ప్రవాహంలోకి ప్రవేశిస్తాయి. లక్షణాలు: కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు మరికొందరిలో జ్వరం చలి శరీర నొప్పులు మరియు వాపు సోషరస కణుపులు వంటి లక్షణాలు ఉంటాయి. ప్రభావం: ఇది శోషరస వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీరకాలికంగా ఎలిఫెంట్ ఆసిస్ వంటి సమస్యలకు దారితీస్తుంది. చికిత్స: ఐవర్ మెక్టిన్ వంటి మందులు మైక్రో ఫైలేరియా ను మాత్రమే చంపగలవు. కొన్ని అధ్యయనాలు డాక్సీ సైక్లిన్ వంటి చికిత్సలు పెద్దపురుగులను మాత్రమే చంపగలవని సూచిస్తున్నాయని వైద్య సిబ్బంది పేర్కొంటూ ఉన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి

**మదాసి, మదారి కురువల సమస్య తీసుకువెళ్లండి..**

**మంత్రి సవితమ్మకు, వైకుంఠం జ్యోతి కి వినతి పత్రం అందజేత..**

**హొళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 14** ఆలూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గ ృహంలో బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని కలిసి రాష్ట్రంలో మదాసి, మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యం పై మంత్రి ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా తాలూకా కన్వీనర్ కౌడికి రాజు ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య మాట్లాడుతూ మాదాసి మాదారి కురువ వర్గానికి ఎస్సీ కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూ శాఖ నుండి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలో మాదాసి మాదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు చాలా కాలంగా ఎస్సీ కుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాక, కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం కారణంగా, మాదాసి మాదారి కురువ వర్గానికి చెందిన అభ్యర్థులకు ఎలాంటి విచారణ లేకుండా కురుబ, కురుమ కుల సర్టిఫికెట్‌లు జారీ చేస్తున్నారు. దీని వలన విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో హక్కుగా దక్కాల్సిన ప్రయోజనాలు కోల్పోతున్నారు.అందువల్ల, మాదాసి మాదారి కురువ వర్గానికి సంబంధించి సక్రమమైన కుల ధ ృవపత్రాల జారీకి తగిన ఆదేశాలు జారీ చేసి, అధికారులు జాప్యం లేకుండా పని చేయాలని మనవి. అదేవిధంగా, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 16వ తేదీన కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు కూడా నివేదించి, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర?యం తీసుకోవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న, హనుమప్ప బెల్లం రాజు, ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్, శ్రీధర్, శరణ, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## శాంతిరాం ఫార్మసీ అధ్యాపకునికి డాక్టరేట్



**పాణ్యం,అక్టోబర్ 14, పల్లె వెలుగు:** మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్. ఎల్లా సుబ్బయ్య చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ శెట్టి తెలిపారు.ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వేల్మూరుగన్ సమక్షంలో 5 ఆక్షో ఇమిడజోల్ సమ్మేళనాలు బ్రెస్ట్ క్యాన్సర్ నిర్మూలనకు ఎలా పనిచేస్తాయి అనే అంశముపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పొందారన్నారు. ఈ సందర్భంగా ఆర్ జి ఎం విద్యాసంస్థల ఎండి మిద్దె శివరాం,డీన్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ఆద్యపకులు అభినందనలు తెలియజేశారు.

## మోదీ పర్యటన ఏర్పాట్లపై డీజీపీ సమీక్షకు రాక

**డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కలిసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16న కర్నూలు పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ మంగళవారం కర్నూలు నగరంలోని బి. క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గ ృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి, వారికి పూల మొక్కను అందజేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ ఉన్నతాధికారులతో సమీక్షించే అవకాశం ఉంది.

## ప్రధాని పర్యటన తర్వాత చర్చలు?

**సమ్మెకు సంఘీభావం**



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 14:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శించిన పిదప వైద్యాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంటుందని వైద్యాధికారులు భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కారణంగా వైద్యాధికారుల సమస్యలపై చర్చలకు బ్రేక్ పడినట్లుగా అయింది. గత పది రోజుల నుండి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ వైద్యాధికారులు విజయవాడ కేంద్రంగా సమ్మెను నిర్వహిస్తూ ఉన్నారు. గత నెల 26వ తేదీ నుంచి ఆన్లైన్ సేవలను పూర్తిగా నిలిపివేసిన వైద్యాధికారులు ఈనెల 1వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటూ ఉన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం రెండుసార్లు చర్చలకు పిలిచినప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ప్రధాని మోదీ పర్యటన తర్వాత అయినా తమ సమస్యలు తీరేందుకు ప్రభుత్వ మరోసారి చర్చలకు పిలిచే అవకాశం ఉంటుందని వైద్యాధికారులు ఆశాభావంతో ఉన్నారు. సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వం వీలు కల్పించుకొని వైద్యులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నంద్యాల జిల్లా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు భావన రెడ్డి, కాంతారావు నాయక్ కోరుకుంటున్నారు.

**సమ్మెకు సంఘీభావం** గత పది రోజులుగా వైద్యాధికారులు చేస్తున్న సమ్మెకు వైద్య సిబ్బంది సంఘీభావం ప్రకటించారు. బండి ఆత్మకూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన 20 గ్రామాల పరిధిలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు ఎం ఎల్ హెచ్ పి లు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు,హెల్త్ అసిస్టెంట్లు సంఘీభావం ప్రకటించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. ప్రభుత్వం వైద్యులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## మోదీ సభ ఏర్పాట్లపై మంత్రులు, కూటమి నేతల కీలక భేటీ

**పాణ్యం ఎమ్మెల్యే దంపతుల నివాసంలో తెలుగుదేశం రాష్ట అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు సమీక్ష**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈ నెల 16వ తేదీన కర్నూల్‌లో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పర్యటన ఏర్పాట్లపై కూటమి నాయకులు కీలక సమావేశం నిర్వహించారు.సభకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు, పలువురు రాష్ట్ర మంత్రులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, వెంకట రెడ్డి దంపతుల నివాసానికి మంగళవారం విచ్చేశారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,

కొంగూరు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, యన్ ఎం డి ఫరూక్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడం, జనసమీకరణ, భద్రతాపరమైన అంశాలపై నేతలు ప్రధానంగా చర్చించినట్లు సమాచారం.

# ప్రధాని పర్యటనకు సుమారు 1800 మందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు.



**శ్రీశైల క్షేత్రం చుట్టూ పోలీసుల డేగ కన్నుతో నిఘా.**
**ప్రధాని పర్యటించే ప్రాంతాలలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు జారీ.**
**అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీస్ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహణ.**
**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్.**

పల్లె వెలుగు శ్రీశైలం. ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ గారు నంద్యాల జిల్లా శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందరరేగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ సుమారు 1800 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి హెలిపాడ్ కు చేరుకున్నప్పటి నుండి దర్శనం అనంతరం తిరిగి వెళ్లే వరకు ఆయన పర్యటించు ప్రాంతాలలో విస్త ృత తనిఖీలు నిర్వహించి ముఖ్యమైన ప్రాంతాలలో మరియు కూడళ్లలో సాయిధ బలగాలతో పికెట్లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేయడం జరిగింది. బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని 10 సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్కు ఒక ఉన్నతాధికారిని ఇన్చార్జిగా నియమించడం జరిగింది. జియో గ్రాఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రాంతాలలో తీసుకోవలసిన భద్రత చర్యలను క్షణ?ంగా సిబ్బందికి జిల్లా ఎస్పీ వివరించారు. ప్రధాని మంత్రి కి భద్రతాపరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. రోడ్డు మార్గాలలో, ముఖ్యమైన కూడళ్లలో ,గుడి పరిసర ప్రాంతాలలో రూఫ్ టాప్ సిబ్బందిని నియమించి వారికి బైనాక్యులర్ తో నిరంతరం పరిశీలించాలని ఆదేశించడం జరిగింది. శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షణ?ంగా తనిఖీచేయాలని ఇది 24/7 కొనసాగించాలన్నారు. కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించాలని ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. హెలిపాడ్, గుడి, శివాజీ సూర్తి కేంద్రం ప్రాంతాలలో ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో యాక్సెస్ కంట్రోల్ ఏర్పాటు చేసి క్షణ?ంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. శివాజీ సూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కొరకు రూఫ్ టాప్, క్యూఆర్టి, స్పెషల్ పార్టీలను నియమించుకోవాలని ఆదేశించారు. ప్రధాని పర్యటనకు వచ్చిన సుమారు 1800 మంది పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేకమైన డ్యూటీ పాసులను ఆత్రేయ డిజిటల్స్ వారి సహకారంతో ఏర్పాట్లు చేయడం జరిగింది. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. రెవిన్యూ అధికారులు ఇచ్చిన ఆసులను క్షణ?ంగా తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.




## విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలి



మహానంది, పల్లె వెలుగు విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని జిల్లా సర్వ శిక్ష అభియాన్ అకాడమిక్ మాంటింగ్ ఆఫీసర్ వి. మాధవిలత పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎఫ్ %రూ%2 పరీక్షలను పర్యవేక్షించి, పరీక్ష పత్రాలు,విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి,విద్యార్థులకు మంచి విద్యా బోధన, విద్యార్థుల ప్రగతికి అభివ ృద్ధి పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ప్రోగ్రామ్ విజయవంతం చేద్దాం...

### గడివేముల మండల నాయకులు, అధికారులతో ఎంపీడీవో సమావేశం ఏర్పాటు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు గడివేముల మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల రాజకీయ నాయకులు, మరియు లీడర్లతో సమావేశం లో అధ్యక్షత వహించిన మండల ఎంపీడీవో వాసుదేవ గుప్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధానమంత్రి ఈనెల 16న కర్నూలు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జిఎస్టి విజయోత్సవ సభ కార్యక్రమంలో భాగంగా వివిధ విధానాలు,సూచనలను నాయకులతో చర్చించడం జరిగింది. అధికారులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లను పంచాయతీ సెక్రెటరీ గ్రామ సంఘం వివోఏలను కేటాయింపు గురించి వారికి ప్రత్యేకమైన ఒక యాప్ రూపొందించి బస్సు బయలుదేరు వేళలను కచ్చితంగా అప్లోడ్ చేయాలి.ఆ బస్సులో ఎంత మంది ప్రయాణం చేస్తున్నారు అన్న మొత్తం సభ్యులను గురించి యాప్ నందు పొందపరచాలి. సమావేశ ప్రాంతంలో ఎలాంటి మొబైల్ లకు తావు లేకుండా ఉంటుందని, కావున మీ మొబైల్ లకు మీరే ఒకచోట భద్రపరచుకొని ఉంటే బాగుంటుంది అని తెలిపారు. అదేవిధంగా గడివేముల మండలంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి అందులో అధికారులు సమర్థవంతంగా పనిచేయడానికి ఇక్కడ కంట్రోల్ రూమ్ నుండి వారు సమీక్షిస్తుంటారనీ. అలాగే గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందరరేగా నన్నూరు, రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో బస్సులు ఏర్పాటు చేసుకునేందుకు వారి ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎవరైనా తన సొంత వాహనాలతో వస్తే అలాంటి వారికి సభా ప్రాంగణముఖి చాలా దూరంలో అనుమతులు ఉంటాయి.ఎక్కువ శాతం బస్సులో ప్రయాణం చేయడానికి సౌకర్యం ఉంటుందని సమావేశపరంగానికి దగ్గరికి బస్సులు వెళ్లే సౌకర్యం గా ఉంటుందని తెలిపారు, ప్రతి గ్రామానికి గ్రామ సచివాలయ డిజిటల్ మరియు పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరూ తమకర్తవ్యాన్ని సమర్థవంతంగా పనిచేసి రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోది గారి సభను విజయవంతం చేయాలని నాయకులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య ప్రధానమంత్రి దృష్టికీ తీసుకెళ్తుతా.






**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. బేడ బుడగ జంగం కమ్యూనిటీకి మళ్లీ (ఎస్ సి) హెూదా కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ద ృష్టికీ రెండు సార్లు తీసుకెళ్ళానని, మన నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ద ృష్టికి కూడా బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ సమస్య తీసుకెళ్లుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం శ్రీనివాసనగర్ లోని బుడగ జంగం కాలనిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి ప్రధాన మంత్రి సభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతిగా, బిక్షాటనచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, ఎంతో మంది ఉన్నత చదువులు కూడా చదివారనీ, ఎస్ సి రిజర్వేషన్ ఉండి ఉంటే ప్రభుత్వం ఉద్యోగం సాధించేవారని, చదువుల్లో 98 శాతం మార్కులు వచ్చిన బేడబుడగ జంగం విద్యార్థులు రిజర్వేషన్ లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఎస్ సి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేస్తుందన్న నమ్మకం నాకు ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక పురోగతిశీలమైన చర్యగా జె.సి. శర్మ (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్) నేత ృత్వంలో ఒక ఏకగుణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి బేడా బుడగ జంగం సామాజిక, ఆర్థిక, విద్యా నేపథ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఈ సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని సిఫార్సు చేసిందనీ ఆమె అన్నారు.ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బేడా బుడగ జంగం కులాన్ని %ాజ% జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేసిందని, ఈ ఫైల్ లిరిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్ జి ఐ), న్యూ ఢిల్లీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని, ఆర్ జి ఐ కార్యాలయంతో దౌత్యంగా చర్చించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు క ృషి చేస్తానన్నారు.ఎలాంటి అనవసర ఆలస్యం లేకుండా, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లయితే, బెద బుడగ జంగం సామాజిక వర్గానికి నిజమైన న్యాయం జరుగుతుందనీ, ఇతర జాతులకు లభిస్తున్న రక్షణలు, హక్కులు, ప్రయోజనాలు బేడ బుడగ జంగం కులానికి కూడా అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 14: అకాల వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలవడంతో చీడపీడలు పురుగు ఉధ ృతి పెరిగే అవకాశం ఉందని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. రైతులు అప్రమత్తమై వెంటనే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలో కురిసిన 16.8 %ఎ% వర్షపాతానికి తుఫాను ప్రభావం వలన నేలకొరిగిన జడలు కట్టుకోవాలని అన్నారు. వర్షపు నీరు నిలవడంతో వరికి సోకే తెగుళ్ల వివిధ రకాల పురుగులతో అప్రమత్తంగా ఉండాలని తెగుళ్ల బారిన పడిన పంటలను కాపాడుకునేందుకు పలు నివారణ సూచనలను ఏవో వివరించారు. వరి పంటకు తెగులు రాకుండా నివారించడానికి పొలంలో నీరు నిలవకుండా డ్రైనేజీని మెరుగుపరచాలని అన్నారు. తెగులు సోకిన మొక్కలను తొలగించాలని, సరైన సమయంలో పురుగు మందులు వాడాలని, విత్తన శుద్ధి చేయాలని, మరియు అగ్గి తెగులు సుడిదోమ ఉల్లికోడు తెగులు వంటివి ఆశించకుండా తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఎండాకు తెగులు నివారణకు ప్రాప్తి కొనజోల్ ఒక మిల్లీలీటరు లేదా హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా వాలిడా మెషిన్ రెండు మిల్లీలీటర్లు మోతాదులో లీటర్ నీటికి కలిపి పొలంలో నీరు మొత్తం తీసివేసి మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలని అన్నారు.

**పొడతెగులు మాని పండు తెగులు** ఈ తెగులు పంట పుష్పించే దశలో ఆశిస్తుందని అన్నారు. అండాశయం ఆకుపచ్చ రంగు ముద్దగా మారిన తర్వాత గింజలన్నీ పసుపు రంగు ఉండ లాగా మారి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా ట్రాఫిక్ కొనుగోలు ఒక మిల్లీలీటర్లు లేదా వాలిడా మెషిన్ 2 మిల్లీలీటర్లు మోతాదులో ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. అలాగే మోనోక్రోటోఫాస్ రెండు మిల్లీ లీటర్ల మోతాదులో లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు.

**ఉల్లికోడు** ఉల్లికోడు శోభకు ముందే వరి పంట నాటిన 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ఎకరాకు 10 కిలోల కార్బోహైరాన్ లేదా 6కిలోల పో రేట్ గుళికల మందు వేయాలని అన్నారు. వరిలో దోమపోటు నివారణకు నారు నాటే సమయంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు బాటలు వదిలి నాటు వేసుకోవాలని అన్నారు. దోమ పోటు సుడిదోమ గుర్తించిన వెంటనే ఎసిఫేట్ ఒకటి పాయింట్ ఐదు గ్రాములు లేదా ఇమిడా క్లోఫైడ్ 2.2 మిల్లీ లీటర్ల మోతాదులో లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఏవో విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# బద్వేల్ సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ కు ఘన సన్మానం






పోరుమామిళ్ల అక్టోబర్ 14( పల్లె వెలుగు ) జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద దోచుకుని తగ్గించినట్లు సంబరాలు చే యడం తగునా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం. పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక ఎస్టియు భవనం లో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గం లో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజకవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్ కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమని వారు అన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జిఎస్టి సంబరాలని , అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జిఎస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్వస్థత ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు , మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు,, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకో బ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశైలంలో ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోనికి ప్రవేశించు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు.





## నల్లమల్ల అడవులలో తనిఖీలు ముమ్మరం చేసిన స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ సిబ్బంది.

**పల్లె వెలుగు శ్రీశైలం.** అక్టోబర్ 16వ తేదీన నంద్యాల జిల్లాలోని శ్రీశైలంనకు ప్రధాని పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు శ్రీశైల క్షేత్రంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇది 24/7 కొనసాగుతుంది. స్పెషల్ పార్టీ సాయుధ బలగాలు శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల గల నల్లమల అడవులలో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రధాని పర్యటించు ప్రాంతాలలో రోడ్డు మార్గంలయందు రోడ్డు ఓపెనింగ్ పార్టీ సిబ్బంది హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ ( హెచ్ హెచ్ ఎం డి) సహాయంతో మరియు పోలీస్ జాగిలాలతో సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరుగుతుంది. గుడి పరిసరాలలో ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆధ్వర్యంలో క్యూలైన్లు, భక్తులు వేచి ఉండు కంపార్ట్మెంట్లు, పుష్కరిణి, మాడావీధులు,గుడి పరిసరాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు వాచ్ టవర్లలో(రూఫ్ టాఫ్ )సిబ్బందిని నియమించి బైనాక్యులర్ ద్వారా నిఘా కట్టుదిట్టం చేయడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు అన్ని డార్మెంటరీలు,సత్రాలలో బస చేయుచున్న వ్యక్తుల వివరాలను క్షుణ?ంగా పరిశీలించడంతో పాటు కొత్త వ్యక్తులపై అనుమానాస్పద వ్యక్తులపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగడం జరుగుతుంది.





# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల స్థానిక 7 వ వార్డు నందు వార్డ్ ఇంచార్జ్ సైలాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామని, అదేవిధంగా 'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయిని . దీంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాం.' పేర్కొన్నారు. ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను అందించడంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది :- ఎన్ఎండి ఫిరోజ్. నంద్యాల స్థానిక 7 వ వార్డు నందు జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ"సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమం ప్రజల చైతన్యం నింపుతుందన్నారు . పన్ను శ్లాబులను 5% మరియు 18% శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా పండుగల సీజన్‌లో, భారీ ఆర్థిక ఊరట లభించిందని తెలిపారు.డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల పట్టణంలోని స్థానిక 7 వ వార్డు నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈరోజు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు . ఈ డ్రైనేజీ నిర్మాణం అయితే 7వ వార్డు నందు డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో గఫార్ , సద్దాం , అఫ్జల్ , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , ఉప్పరి సురేష్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రంప్ వేసే టారిఫ్ లపై మోడీ మౌనం వీడాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి. దేశ ప్రజల స్థితిగతులను పట్టించుకోకుండా ఒకరినొకరు పొగుడుకోవడం సరైంది కాదు. దేశ ప్రజల అభివృద్ధి కన్నా మోడీ – ట్రంప్ ల స్నేహం గొప్పదా తేల్చుకోండి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు ఏదోరకంగా ఇతర దేశాల పైన ముఖ్యంగా భారతదేశం పై అనేక రకాల టారిఫ్ లను పెద్ద ఎత్తున విధించడం జరుగుతుందని అయితే మోడీ ప్రభుత్వం ట్రంప్ చేసే దాడి పైన మాట్లాడకుండా ఏదో ఒక సందర్భంలో ఇద్దరూ ప్రాణమిత్రులను అంటూ పొగుడుకుంటూ భారతదేశ ప్రజల అభివృద్ధిని విస్మరించడం సరైనది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు,యేసు రత్నం, నాగేశ్వరరావు,నరసింహ నాయక్ రామచంద్రుడు లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు రణధీర్ రత్నమయ్య లక్ష్మణ్ నరసింహ బాల వెంకట్ నక్కి శ్రీకాంత్ ఎం రమేష్ నాయక్ మధు శేఖర్ ఎం సుధాకర్ పి సుధాకర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా హెచ్ వన్ బి వీసా లక్ష డాలర్ ధరలకు పెంచడం వలన అమెరికాకు వెళ్లాలంటే దాదాపు కోటి రూపాయలు అయ్యే అవకాశం ఉందని దీనివలన అక్కడ ఉద్యోగం కావాలని కోరుకున్న వాళ్ళందరికీ నిరాశే మిగులుతుందని అదేవిధంగా అక్కడ జీవనం సాగించ వారిపైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులు చేపట్టిన వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని, అదే విధంగా దేశ ప్రజల పైన టారిఫ్లను పెద్ద ఎత్తున పెంచి మన రాష్ట్రంలో ఉన్న వ్యవసాయం పైన వస్త్ర పరిశ్రమల పైన పెద్ద ఎత్తున భారం పడడం వలన కార్మికుల కు రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటి పైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏమాత్రం మాట్లాడకుండా ఉండడం సరైనది కాదని అన్నారు . మోడీ పాలస్తీనా ఇజ్రాయిల్ దాడిని నేనే ఆపానని వాళ్ళ పైన శాంతిని చేకూర్చడంలో ప్రధాన పాత్ర నాదేనంటూ చెప్పడం దానికి వత్తాసుగా మోడీ అభినందించడం ఒకరినొకరు పొగుడుకోవడం సరిపోతుంది తప్ప దేశ ప్రజలను నాశనం చేసేటువంటి వాటిపైన మాట్లాడకుండా స్నేహాన్ని బలపరుచుకుంటూ దేశ ప్రజలను నాశనం చేసేటటువంటి విధానాలను వ్యతిరేకించకుండా ఉండడం చాలా దుర్మార్గమని , దేశ ప్రజలంతా ఆలోచిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ముఖ్యంగా అమరావతిని ప్రపంచ గర్వించే స్థాయికి తెస్తామని చెప్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేస్తూ ఉందని అన్నారు . అరచేతుల్లో వైకుంఠం చూపించే విధంగా కూటమి పార్టీల పాలన ఉందని,ట్రంప్ టారిఫ్ లపై మోడీ గారిని మాట్లాడమని చెప్పేలా ధైర్యం చేయడం లేదని కనీసం ప్రయత్నం కూడా చేయడం లేదని నంద్యాల కర్నూలు జిల్లాకు వస్తున్న సందర్భంగా ఏ విధంగా జిఎస్టి సభను సక్సెస్ చేయాలని ప్రయత్నం తప్ప జిఎస్టిని తెచ్చింది ఎవరు? ఎన్ని లక్షల కోట్లు వసూలు చేశారు ప్రజలు ఏ విధంగా గత ఎనిమిదేళ్ల కాలంలో జిఎస్టి ద్వారా చాలా నష్టపోయారని, ప్రజలకు వివరించే కార్యక్రమం సిపిఎం పార్టీగా రాబోయే కాలంలో చేపడతామని అన్నారు . ప్రతి ఇంటికి వెళ్లి జిఎస్టి పైన ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించేలా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని ప్రతి కార్యకర్త అంతా కలిసి దిశా నిర్దేశం చేయాలి అని అన్నారు.




# మా ఇంటి కల ఇక నెరవేరదా? అంటున్న జగనన్న కాలనీ వాసులు

## జగనన్న కాలనీ సందర్శించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**పోరుమామిళ్ల అక్టోబర్ 14 ( పల్లె వెలుగు)** కడప జిల్లా బద్వేల్ తాలూకా పోరుమామిళ్ల మండలంలోని కాలవ కట్ట దగ్గర జగనన్న కాలనీ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సందర్శించడం జరిగినది. గత ప్రభుత్వము నిర్మించిన ఈ గృహాలు అసంపూర్తిగా ఉన్నాయి ఇక్కడ మొత్తము 76 ఇల్లు ఉన్నాయి ఎవరు కూడా ఇక్కడ సంసారం లేరు ఈ ఇల్లు కట్టేరే కానీ ఇక్కడ ఒక భయానక వాతావరణంగా తయారయింది. ఒక అడవిలో ఉన్నట్లుగా కంపచెట్లు రకరకాల చెట్లతో కట్టిన ఇల్లే కనపడకున్నటువంటి చెట్లు పెరిగిపోయాయి. కరెంటు సౌకర్యం గాని రోడ్డు సౌకర్యం కానీ వాటర్ సౌకర్యం గాని ఇక్కడ ఏవి సరిగా లేవు ప్రజలకు ఏవి అందుబాటులో లేవు ఇక్కడ 76 ఇల్లు లబ్ధి పొందిన వాళ్లు వాళ్ల ఊర్లోనే ఉన్నారు . ఇక్కడికి వచ్చి సంసారం చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే సరైన వసతులు లేవు ఏ రాత్రి ఏమి జరిగినా కూడా ఏది ఇక్కడ అందుబాటులో లేదు కనీసం ఈ ప్రభుత్వము అయినా ఇలాంటి కానీలను సంబంధిత అధికారులతో పరిశీలించి ప్రజలకు సౌకర్యమైనవంతమైన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించ వలెను . కూటమి ప్రభుత్వం చూసి చూడనట్టు ఉండకుండా హౌసింగ్ బోర్డు సంబంధించిన డిపార్మెంటును ప్రతి కాలనీకి పంపించి తగిన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించవలనని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సెక్రెటరీ ఫణి రావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కోరుతున్నారు. ప్రతి రాజకీయవేత్త ఎలక్షన్ ముందు ప్రతి ఇంటి ప్రతి మనిషికి ఓ ఇల్లు అని వాగ్దానాలు చేస్తారు కానీ వాళ్ల సీటు వాళ్లకు వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండాన వారి సీటును కాపాడుకుంటారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయకుండా ప్రజల సౌకర్యాలతో కాలనీని సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# ఇబ్రహీం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు,సిపిఎం



**సిబెళగల్ పల్లె వెలుగు అక్టోబర్ 14** సి బెలగల్లో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి , మరియు సిఐటియు మండల కన్వీనర్ గా పనిచేస్తున్న ఎస్ ఇబ్రహీం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీ నారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి,యస్, రాధాకృష?, ఎండి అంజిబాబు, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ లు బెలగల్లోని ఇబ్రహీం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి ఇబ్రహీం కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇబ్రహీం గారు బెలగల్ లో మొదటగా హమాలి సంఘం కార్యదర్శిగా పనిచేస్తూ వచ్చాడని, 2010 నుండి సిపిఎం పార్టీ సభ్యుడిగా శాఖ కార్యదర్శిగా ప్రజా సమస్యల పైన పనిచేస్తూ వచ్చాడని,, ఈ మధ్యకాలంలో సిఐటియు మండల కన్వీనర్ గా కూడా ఎన్నిక అయ్యారని,, సి బెలగల్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికయ్యాడని, ప్రజా, మరియు కార్మికుల సమస్యల పరిష్కార, ఉద్యమాలలో ఇబ్రహీం చురుకుగా పాల్గొనే వాడని, బెలగల్లు ఇబ్రహీం ప్రజలందరితో సౌమ్యుడిగా ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా పోరాడేవారని,, బెలగల్ లో నెలకొన్న ప్రజా సమస్యల పైన పోరాటంలో చురుకుగా పాల్గొనేవాడని, ప్రజల అందరితో మండల పొందిన వ్యక్తిని అటువంటి వ్యక్తి మరణం సిపిఎం పార్టీ ఉద్యమాలకు తీరని లోటని, వారు అన్నారు,, నివాళులర్పించిన వారిలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు గూడూరు నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, బెలగల్ సిపిఎం నాయకులు కాజా హుస్సేన్, అక్బర్, సుందర్ రాజు, రంగన్న, బెలగల్ సిపిఐ నాయకులు మల్లికార్జున, ఏఐటీయూసీ అమాలి నాయకులు శేషు, సిఐటియు హమాలి సంఘం నాయకులు జైలు, హుసేనప్ప, నాగేష్, చికెన్ భాష, భాస్కర్, సంటన్న, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మంగమ్మ, ఉష, శేషమ్మ, రాజకుమారి, జ్యోతి, మార్తమ్మ, మరియు సిఐటియు హమాలీ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్మికులు, తదితర కార్మికులు పాల్గొన్నారు

# పెళ్లికెందుకు తొందర.. బాలికను చదివించు ముందర



**గూడూరు పల్లె వెలుగు అక్టోబర్ 14** బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహణ –బాల్య వివాహాలు వద్దు బాలికలను చదివిద్దాం గూడూరుడలంలోగుడిపాడు గ్రామం నందు ఐ సిడిఎస్ సూపర్వైజర్లు జరీనా భాను పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్ర మం నిర్వహించి బాలికలు కౌమార దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, బాలవివాహా లు,ఫోక్సు చట్టం, పోషక పదార్థాలు గల ఆహార, పండ్లు కూర గాయలు తీసుకోవాలని వివరించారు, అనంతరం బాలికలకు ప్రత్యేక గేమ్ ఆడించు బహు మతులు అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# 16న కర్నూలు జిల్లాలో ప్రధాని జీఎస్టీ సభ ఏర్పాట్లపై సమీక్ష,,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 14** ఎమ్మిగనూరు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ టీడీపీ నాయకుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలకుడిగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈనెల 16న కర్నూలు జిల్లాలో ప్రధాని జీఎస్టీ సభకు జనసమీకరణ, బస్సులు తదితర అంశాలపై నేతలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మూడు మండలాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగవరంలో ఎస్ఐ పర్యటన



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 14:** బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్ మోహన్ మంగళవారం సింగవరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రజలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న మోసాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు ఎస్ఐ వివరించారు

# ప్రధానమంత్రి పర్యటన రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది



### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై కర్నూల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర మంత్రులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన మన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొనబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రవాణా, పార్కింగ్, నీరు, వైద్య సదుపాయాలు, భద్రత, వేదిక ఏర్పాట్లు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ విజయవంతం కావడం మన అందరి బాధ్యత. ఏ ఒక్క విభాగం నిర్లక్ష్యం వహించకూడదు. ప్రతి శాఖ అధికారులూ, నాయకులూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. రోడ్లు, ట్రాఫిక్ మార్గాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉండేలా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రజలు సౌకర్యంగా సభ ప్రాంగణానికి చేరుకుని, తిరిగి సురక్షితంగా వెళ్లేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి పక్షాలన్నీ ఒకే దిశగా ఆలోచించి, సమన్వయ భావంతో పని చేయాలని ఆయన సూచించారు. మనందరం ఒక జట్టుగా కృషి చేస్తేనే సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని అవకాశాలను తెస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ శ్రద్ధను, సమయాన్ని, కృషిని ఈ సభ విజయవంతానికి అంకితం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో సభ ప్రాంగణం, వేదిక డిజైన్, ప్రజల రాకపోకల మార్గాలు, పార్కింగ్ జోన్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. అధికారులు తగిన సూచనలు అందించి, అవసరమైన మార్పులు, మెరుగుదలలపై చర్చించారు. ఈ సభలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషిస్తే, కర్నూలు సభను దేశం మొత్తానికి ఆదర్శంగా నిలబెట్టగలమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## నంద్యాలలో వైటుకే ఫ్యాషన్స్ యాక్సిసరీస్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరజ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని సిఎస్ఐ పెద్ద చర్చి సమీపంలో వైటూకే ఫ్యాషన్స్ అండ్ యాక్సిసరీస్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తన చేతులా మీదుగా ప్రారంభించారు. ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైటూకే ఫ్యాషన్స్ నిర్వాహకులు కళ్యాణ్, విష?, నరహరి ని అభినందిస్తూ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి సాధిస్తూ వ్యాపారంలో నీలాదొక్కుకుని మరో 10 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం యువకుల్లో స్వయం ఉపాధిని పెంపొందిస్తూ సబ్సిడీ రుణాలను త్వరలో అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని యువత వ్యాపార రంగంలో ముందుకుసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కౌన్సిలర్ కృపాకర్, జోసెఫ్, మల్లెల భాస్కర్, జార్జ్, శరత్, దేవనగర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభకు తరలి రండి

### తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు.



ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 14 ఆదోని నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో కర్నూలులో 16వ తారీకు జరగనున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రధానమంత్రి సభకు సంబంధించిన జన సమీకరణ ఏర్పాట్లపై ఆదోని శివారు ప్రాంతంలోని దీప్తి మినీ ఫంక్షన్ హాల్లో ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదోని నియోజకవర్గ ప్రధానమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ఉన్న మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు శ్రీ ఎం.ఎస్. రాజు గారు, నియోజకవర్గ అబ్జర్వర్ %c% ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ శ్రీ కేకే చౌదరి గారు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరిగే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు ఆదోని నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు తరలివెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. గౌరవ ప్రధానమంత్రి గారు ఈ రాష్ట్ర అభివృద్ధిపై గాఢమైన ఆసక్తి కనబరుస్తూ, నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వానికి నిరంతర సహకారం అందిస్తున్నారు. అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. ఇందులో ఆదోని పట్టణ అధ్యక్షుడు శ్రీ తిమ్మప్ప, మండల అధ్యక్షుడు శ్రీ శివప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి జింద శారద, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, అన్సర్ భాష, బసాపురం రామస్వామి, పెద్దగోల రంగన్న వెంకట్ రెడ్డి అయ్యన్న నెట్టెకల్ ఈరన్న దిబ్బనకల్ లక్ష్మన్న ప్రతాపరెడ్డి రాజశేఖర్ లక్ష్మీనారాయణ, విరుపాక్షి మధురె లోకనాథ్ రెడ్డి వీరేష్ బుద్ధారెడ్డి, బాబు నాయుడు మారుతీరావు, అన్సర్ భాష, పెద్ద హరివనం, బసవరాజ్, శేషిరెడ్డి, జిందా శంకర్ సాధికబీగం, జయరాం, బాలాజీ లియవ నాయకులు భూపాల్ చౌదరి మారుతీ నాయుడు సిద్ధార్థ నాయుడు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి వినయ్ మరియు తదితర నాయకులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.



## ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి పై ఉంది






### ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ రవికుమార్,,,,,, ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరణ,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 14 ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి పై ఉందని అది ప్రతి ఎల్ఐసి ఏజెంట్ బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం నందు ఎల్ఐసి ఏజెంట్ల విస్తృత సమావేశం నిర్వహించారు ఈ సమావేశం బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది. మొదటగా ఎమ్మిగనూరు ఎల్ఐసి బ్రాంచ్ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అత్యధిక పాలసీలు, అత్యధిక ప్రీమియం చేసిన ఏజెంట్ల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి లో పెట్టే ప్రతి పైసా సురక్షితమైనదని అన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. లాంగ్ టైం పాలసీలు షార్ట్ టర్మ్ పాలసీలు షేర్ మార్కెట్ తో కూడిన పాలసీలు ఉన్నాయని వీటి అన్నిటిపై అవగాహనతో కూడి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కొత్తతరం ఉద్యోగులు షేర్ మార్కెట్ తో కూడిన పాలసీలో ఇష్టపడుతున్నారని వాటిని దృష్టిలో తీసుకెళ్లాలన్నారు. అలాగే ఎల్ఐసి పాలసీలపై జీరో(0) జీఎస్టీ తో అందిస్తున్నామని దాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అలాగే 2001లో ఎల్ఐసి లోని జీవన్ శ్రీ పాలసీ మనం చెప్పిన మెచ్యూరిటీ అమౌంట్ కంటే ఎక్కువగా ఇస్తున్నామని, ప్రస్తుతం న్యూ జీవన్ శ్రీ పాలసీ అందుబాటులోకి వచ్చిందని సింగిల్ ప్రీమియం కు 8.5 బోనస్ అందిస్తున్నామని, అదే పాలసీ న్యూ జీవన్ శ్రీ పాలసీ 9.5 నుండి 10% వరకు పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు . దీన్ని విరివిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎల్ఐసి కడప డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ పి శ్యాంసుందర్, మేనేజర్ సేల్స్ ఎం రామకృష? మాట్లాడుతూ ఎల్ఐసి లో కొత్తదనాన్ని ఏజెంట్లు అందుకోవాలని దాని ద్వారా మార్కెట్లో నిలదొక్కుకోగలరు అన్నారు. మనం ప్రజల్లోకి వెళ్లలేకపోతే ప్రైవేట్ కంపెనీలో ప్రజల డబ్బును తన్నుకుపోతాయని, దానిద్వారా ప్రజలు భవిష్యత్తులో నష్టపోతారన్నారు. కాబట్టి మనం నిత్యం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. సింగిల్ ప్రీమియం లో 80 లక్షలు తీసుకొచ్చిన ప్రసాద్ స్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ పత్తికొండ సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ కడప ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు పి తిమ్మారెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్లు రాజేష్ మధుసూదన్ లియాఫీ1964(ఏజెంట్ల సంఘం) కడప డివిజన్ అధ్యక్షులు, జయభారత్ రెడ్డి, లియాఫీ జోనల్ డివిజనల్ బ్రాంచ్ నాయకులు రమేష్ ప్రభాకర్ రెడ్డి జయన్న వీరేష్ అనంత భూరలి ఆంధ్రయ్య హరినాథ్ జెకె శివరాములు జయరాముడు రాజగోపాల్ శెట్టి సూర్యకాంత్ రెడ్డి సత్య రెడ్డి అబ్దుల్ గఫూర్ మల్లికార్జున్ గౌడ్, మరో ఏజెంట్ల సంఘం క్లీన్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి రంగస్వామి రామాంజనేయులు శేషాద్రి కృష్ణా?రెడ్డి షఫీర్ తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధి నివారణే లక్ష్యం



మహానంది, పల్లె వెలుగు బోదకాలు వ్యాధి నివారణే లక్ష్యంగా రక్త నమూనాలు సేకరిస్తున్నట్లు నంద్యాల మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో 350 మంది నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ రక్త పరీక్షల నమూనాలను ప్రయోగశాలలో పరిశీలిస్తారని తెలిపారు. వీరిలో ఎవరికైనా ఫైలేరియా ఉన్నట్లు నిర్ధారణ అయితే తర్వాత నివారణ చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, ఆరోగ్య కార్యకర్త దుర్గాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక...ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు.



రుద్రవరం.పల్లె వెలుగు : రుద్రవరం ఆదర్శ పాఠశాల %c% కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచారు. మంగళవారం ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక అయ్యారన్నారు. వీరిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బి పూజిత మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం. హృదయ భాను పతకాలను సాధించారన్నారు. ఈ విజయంతో అర్హత సాధించిన క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని పి. డి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కూడా ప్రదర్శించి అందరూ జాతీయస్థాయికి వెళ్లాలని ఉపాధ్యాయ బృందం, సిబ్బంది వారిని అభినందించారు.

## కూలీలతో వెళుతున్న ఆటో, బొలెరో వాహనలు బోల్తా తృటిలో తప్పిన ప్రాణ ప్రమాదం. కేసు నమోదు చేసిన గడివేముల పోలీసులు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పెసరవాయి బుజనూరు గ్రామాల మధ్య మంగళవారం కూలీలు పని నిమిత్తము దేవాలపురం,,మోత్కూరు,బోధనము,,గ్రామాల నుండి బయలుదేరిన ఆటోలు పెసరవాయి గ్రామం దాటగానే అనుకోకుండా రెండు వాహనాలు క్రాసింగ్ చేసే సమయంలో పక్కనే ఉన్న కాలువలోనికి రెండు వాహనాలు బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న కూలీలు స్వల్ప గాయాలతో బ్రతికి బయటపడ్డారు, వీరు అందరు వ్యవసాయ పనుల నిమిత్తము బైరాపురం గ్రామం వెళుతున్న సందరలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో గాయపడ్డ మహిళ బి.కళావతి అనే ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం వలెనే ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు,ఆమెతోపాటు మరో ముగ్గురికి గాయాల పాలయ్యారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు పడుతున్న గడివేముల పోలీసులు..



## తెలుగు గంగ ఉపకాలువల పరిశీలన....

రుద్రవరం. పల్లె వెలుగు : తెలుగు గంగ ప్రధాన కాలువల కింద ఉన్న ఉపకాలువలను తెలుగుగంగ ఇంజనీర్ శిరీష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగంగ ప్రధాన కాలువ నుంచి 3500 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తుందన్నారు. నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ఎక్కడైనా కాలువలకు గండ్లు పడ్డాయా , నీరు వృధాగా పోతుందా అని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆమె వెంట తెలుగంగ సిబ్బంది ఉన్నారు.



## పూటకో పార్టీ మార్చే మీరు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం

### మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రభుత్వం పై విమర్శలు టిడిపి నాయకులు హెచ్చరిక,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 14 ప్రభుత్వం వచ్చి సంవత్సరం నరా అయింది. రైతులు ఈరోజు గుర్తుకు వచ్చారా మురహరి రెడ్డి గురురాఘవేంద్ర ప్రాజెక్టు గురించి తెలుసుకొని మాట్లాడండి వైసీపీ నాయకులారా మీకు రైతుల గురించి కానీ నీళ్ల గురించి కానీ అవగాహన లేదు.ప్రాజెక్టు చెన్నకేశవరెడ్డి కి ఇన్ చార్జ్ వస్తుందని భయంతో మీరు రైతుల మీద కపట ప్రేమ చూపిస్తున్నారు రైతుల మీద నిజంగా ప్రేమ ఉంటే 15 సంవత్సరాలుగా రైతుల కోసం ఏం చేశారు బుట్ట ప్రతాప్ , మురహరి రెడ్డి చెప్పండిబుట్ట ప్రతాప్ మీ ఇన్ చార్జ్ పోతుందని ఈరోజు మాట్లాడుతున్నారాదెన్నికల్లో ఓడిపోయిన తర్వాత సంవత్సరం నరా కాలంలో రైతుల కోసం ఏం చేశారు చెప్పండి మీరు వైయస్ జగన్ దృష్టిలో పడటం కోసం మాపై విమర్శలు చేస్తున్నారు నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారు ప్రజలకు చెప్పండి రైతులను మోసం చేసేందుకు ప్రతి రైతుకు తాలూక మొత్తం ఉచితబోర్లు వేయిస్తామన్నారు వేయించారాగ్గో హైస్కూల్లో స్కూలు మొత్తం టాప్ వేయిస్తామని తరువాత మాట మార్చి బాత్రూం కట్టిస్తాం. ఇంకుడు గుంతలు తీస్తామని పూటకో మాట మాట్లాడే వాళ్ళ వేము కాదండి మీరేలిక్కర్ గురించి మీరు మాట్లాడతారా లిక్కర్ స్కాం, గంజాయి ఎమ్మిగనూరు మొత్తం సరఫరా చేసిన బ్యాచ్ తో మీరు రాజకీయం నడుపుతున్నారు ప్రభుత్వ సంస్థలకు అప్పులు కట్టకుండా ఇక్కడికి వచ్చి అవి చేస్తాం ఇవి చేస్తాం అనిచెప్పడం క్వారెక్టనా గవర్నమెంట్ ఆస్తులను నెలమట్టం చేసి ఆరోజు కేశవరెడ్డిని పట్టుకొని కేసు మాఫీ చేసుకొని ఈరోజు ఇంకొక్క దగ్గరికి వెళ్లిన వారు కూడా మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీలు తెలుగుదేశంలో చేరారని అక్కస్సు తో విమర్శలు చేస్తున్నారు టిడిపి నాయకులు నందవరం మండల అధ్యక్షులు కాశిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి , రాయచోటి రామకృష్ణా?రెడ్డి , వారు మాట్లాడారు

# తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన.. గోలి శ్రీనివాస్ రెడ్డి..!



**వెల్దండ, అక్టోబర్ 14, పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మంగళవారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శివధర్ రెడ్డి 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇటీవల అక్టోబర్ 1న నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.. వారి సారథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ సజావుగా సాగాలని ఆయన అన్నారు.

# ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## మొగుళ్లపల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 14** మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌద్ధమతం స్వీకరించిన రోజును పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందువుగా పుట్టి హిందువుగా మరణించనని భారత దేశంలో ఉన్న అన్ని మతాల గురించి తెలుసుకొని చివరకు గౌతమ బుద్ధుడి బోధనలు సూక్తులు సిద్ధాంతాలు నచ్చి బౌద్ధమతాన్ని 14 ఆక్టోబర్ 1956న 5లక్షల మందితో మహారాష్ట్రలోని నాగపూర్ లో బౌద్ధ మతాన్ని స్వీకరించాడని తెలిపారు. నేటితో ఆది 69 సంవత్సరాలు అన్నారు . ఈ ఆధునిక ప్రపంచానికి సరిపోయేది భౌద్ధ మతమే అని , ఈ ప్రపంచాన్ని రక్షించ గల శక్తి ఒక భౌద్ధ మతానికి మాత్రమె ఉందని మానవత విలువలు వైపు . నడిపించేది భౌద్ధం మతం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా నాయకులు నిమ్మల భద్రయ్య, బండారి రాజు, నేర్పటి శ్రీనివాస్ ,అంబేద్కర్ అంబేద్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, ప్రభాకర్ , బండారి దిలీప్, బొచ్చు నరసయ్య, గుడిమల్ల రమేష్ ,శనిగరపు మొగిలి చిలువేరి,సుమన్, మంగళపల్లి జెమిని, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు

# అస్తవ్యస్తమైన అల్లం తోట బావి తండా ..రోడ్డు !



**వెల్దండ, అక్టోబర్ 14 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామం నుండి అల్లం తోట బావి తండా కి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతిని మోకాళ్ళ లోతు వరకు గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండిపోయాయి. ప్రతిరోజు ఈ రహదారి మీదుగా పోతేపల్లి, లింగారెడ్డిపల్లి, ఎర్రవల్లి, గోకారం గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన వెల్దండ కు ప్రయాణిస్తుంటారు. వాహన చోదకులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హడావుడిగా నవమాత్రంగా శంకుస్థాపన చేసి రోడ్డును విస్మరించారని అరుణ్ నాయక్ ఆరోపించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకులు కరుణించి గుంతల మయమైన మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని వివిధ గ్రామాల ప్రజలు,వాహన చోదకులు కోరుతున్నారు.

# మహిళ వ్యవసాయ కూలీలకు ఉపకరణాల పంపిణీ



**భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో150 మంది మహిళా వ్యవసాయ కూలీలకురోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సహకారం తోసేవా సూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నకొద్ది మంది కూలీలకు తక్కువ శ్రమ తో పనులు చేసే విధంగా పనిముట్లు అందించాలనే ఉద్దేశ్యం తో రోటరీ క్లబ్ వరంగల్ సహకారం పనిముట్లు అందించటం జరిగిందని,ఈ సందరరేగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివ ప్రసాద్ క్లబ్ మెంబెర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదర్శ రైతు కట్కూరి తిరుపతి రెడ్డి లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు రజిత




**భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీ జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఏసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.

# జిల్లా అధ్యక్ష పదవి రేసులో కోటగిరి సతీష్ గౌడ్

**కరుడు కట్టిన కాంగ్రెస్ వాది. పార్టీ బలోపేతమే శ్వాసగా పనిచేసిన యువ నాయకుడు**

**పట్టు వీడనీ విక్రమార్కుడిలా పార్టీని బలోపేతం చేయడంలో ఆయనది ప్రత్యేక పాత్ర...**

**నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడికి ఎన్నిక దరఖాస్తు అందించిన సతీష్ గౌడ్**



**భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేసులో టేకుమట్ల మండలం ఏంపేడు గ్రామానికి చెందిన యువజన నాయకుడు టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఉన్నారు.గత 15 సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా,యువజన కాంగ్రెస్ నాయకుడిగా,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఎంతోమంది యువజన కాంగ్రెస్ సైనికులను తయారు చేసి పార్టీకి కొత్త తరాన్ని అందించడానికి నా పాత్ర పోషించానని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు గురి చేసిందని,ఎన్నో అవమానాలకు గురిచేసి,ఎన్నో అక్రమ కేసులు బనాయించి, ఆర్థికంగా మానసికంగా హింసించిన భరించి బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ. కుటుంబానికి దూరమై నిద్రలేని రాత్రులు గడిపి.గ్రామాల్లో పార్టీ బలోపేతానికి తాను పడ్డ కష్టం ప్రజలు గమనించారన్నారు.నాడు అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టిన.అక్రమ కేసులు పెట్టిన కార్యకర్తలు అధైర్య పడకుండా ఎప్పటికప్పుడు వారికి ధైర్యం చెబుతూ,పార్టీని కాపాడుకోవడం అధిష్టానానికి తెలిసిన విషయమేనన్నారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు,శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,డిసిసి అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి ల నాయకత్వంలో పీసీసీ ఏ కార్యక్రమం ఇచ్చినా మొక్కవోని దీక్షతో ముందుకు నడిపించి పార్టీ కార్యక్రమంలో గానీ,సోషల్ ఆక్టివిటీస్ లో గాని ఈరోజు జిల్లాలోనే టేకుమట్ల మండలాన్ని ఆర్గనైజేషన్ పరంగా ముందుకు తీసుకువెళ్లిన నాయకునిగా,ఎంతోమంది జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులను టేకుమట్ల మండలం నుండి అందించిన నాయకుడిగా,పార్టీ లయాల్టీ ఉన్నా ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నేను జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నానని, తప్పకుండా ఆ పదవికి న్యాయం చేసే శక్తి నాకు ఉందని కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.పార్టీ అంటే ప్రాణంగా భావించి, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యం రాహుల్ గాంధీ నాయకత్వంలో సాధ్యమవుతుందని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తిగా, 2018 ఎన్నికల్లో చెమటోడ్చి గెలిపించిన గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసి పార్టీ మారితే,తను రాజీనామా చేయాలని ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా,అతను ఎన్ని నిర్బంధాలు చేయాలని చూసినా ఎన్ని అక్రమ కేసులు నా మీద బనాయించాలని చూసిన పార్టీయే ప్రాణంగా బ్రతికిన వ్యక్తిగా నేటి వరకు అక్రమ కేసులపై కోర్టుల చుట్టూ తిరుగుతున్న వ్యక్తిగా,గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా చేసిన కార్యక్రమాలు చూసి తనకు అవకాశం కల్పించాలని సతీష్ గౌడ్ పార్టీ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేస్తున్నాడు.బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఇష్టంగా పని చేస్తూ,టేకుమట్ల మండలాన్ని జిల్లాలో,ఉమ్మడి జిల్లాలో పార్టీ కార్యక్రమాల పరంగా చురుగ్గా పాల్గొంటు ఒక ప్రత్యేకత ను చాటిన సతీష్ గౌడ్ కి అధ్యక్ష పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు యువకులు కోరుకుంటున్నారు.



# ములుగు డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన “సంఘటన్ సృజన్ అభియాన్

## తెలంగాణ”కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం

**- అన్ని వర్గాల అభిప్రాయం సేకరణతో పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక**

**ములుగు జిల్లా అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి పి ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాంఈ సందరరేగా అయిన మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహాం అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పార్టీ కోసం ఎంతో కష్టపడి పోరాటాలు చేసిన కార్యకర్తలు నాయకులకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతాయుతమైన పదవులు ఇస్తుందన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. డీసీసీ ఎంపిక పారదర్శకంగా ఉంటుందని ఎవరైనా డీసీసీ పోటీలో ఉండవచ్చని ఈ ప్రక్రియలో ఎలాంటి లాబియింగ్ ఉండదని స్పష్టం చేశారు.అధిష్టానం నిర?యమే తుది నిర?యమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, ఓబీసీ, మహిళా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని గుర్తించడంతోపాటు సమర్థులైన నాయకులను ఎంపిక చేస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి అందరి అభిప్రాయాలను సేకరించడంతోపాటు అభ్యంతరాలను కూడా పరిశీలిస్తామన్నారు.డిసిసి అధ్యక్ష పదవికి నామినేషన్ ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం అందించిన ప్రస్తుత జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి,గొల్లపల్లి రాజేందర్ గౌడ్,ఇర్స వడ్ల వెంకన్న చిదం రామ్మోహన్ రావు,సూరపనేని నాగేశ్వర్ రావు లు నామినేషన్ వెయ్యడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు బ్లాక్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు జిల్లా సీనియర్ నాయకుల అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకుల దగ్గర తీసుకున్న అభిప్రాయాలను టీపీసీసీ కి పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి పరిశీలకులు సాగరికరావు, నాగేందర్ రెడ్డి తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బ్లాక్ బెర్రీ పొగాకు సాగు నిషిద్ధం... వ్యవసాయ అధికారి సుమతి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** ప్రభుత్వం బెర్లి పొగాకు సాగును పూర్తిగా నిషేధించిందని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలంలో పొగాకు సాగు చేస్తున్న రైతులు బ్లాక్ బెర్లీ పొగాకు పూర్తిగా నిషిద్ధం అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %+.వా. =%.740 ప్రకారం నిషేధం సంబంధించి కింది నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. రైతులు మరియు కంపెనీలు తప్పనిసరిగా %వీశీఖ% / 100% బైబ్యాక్ ఒప్పందాలు చేసుకోవాలి. కంపెనీలు బైబ్యాక్ ఒప్పందం ఉల్లంఘిస్తే, క్రిమినల్ కేసులు నమోదు అవుతాయి. రైతులు ఒప్పందం లేకుండా సాగు చేస్తే, ఆ పొగాకు నిల్వల విక్రయం కోసం ప్రభుత్వం బాధ్యత వహించదు. బెర్లీ పొగాకు నిషేధానికి సంబంధించిన చర్యలు ఈ పంట పూర్తిగా నిషేధించబడుతుంది.పొగాకు కంపెనీలు రైతులను ప్రోత్సహించరాదు.కంపెనీలు %వీశీఖ% / బైబ్యాక్ ఒప్పందాలు చేయరాదన్నారు.వారానికి ఒకసారి నివేదికలు సేకరించడం.ఆకస్మిక పర్యటనలు చేయడం తగాదాలు పరిష్కరించడం.పొగాకు నర్సరీలను వెంటనే నాశనం చేయడం.మండల స్థాయి కార్యకలాపాలునర్సరీలు, వ్యాపారులు, మధ్యవర్తులను గుర్తించడం.

నోటీసులు ఇవ్వడం. నిషేధిత నర్సరీలను నాశనం చేయించడం. రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# ప్రధానమంత్రి ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న సందరరేగా ఆయన ప్రోగ్రాం అందరం కలిసి విజయవంతం చేద్దాం..

## మండల కన్వీనర్ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులుఈ నెల 16వ తేదీన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు రానున్న విషయం అందరికీ తెలిసిందే. మోడీ గారికి ఆతిథ్యం ఇచ్చే గొప్ప అవకాశం ఇప్పుడు మనకు దక్కింది. ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగమయూరి వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేసి ఉమ్మడి జిల్లా ప్రజల అభిమానం ఎలా ఉంటుందో ప్రధాని మోడీ గారికి మనం చూపించాలి. కావున మన పాణ్య%శీ%, గడివేముల ఓర్వకల్లు కల్లూరు, మండలాల ఉమ్మడి జిల్లా కోసం ఆయన గొప్ప వరం ఇవ్వాలని అందరం కోరుకుందాం. ఇట్లు గడివేముల మండల టిడిపి కన్వీనర్, సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి తెలిపారు.

# మహానందిలో ఏపీ శాప్ చైర్మన్ పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ రవీంద్ర పూజల పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవారను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మహాదేవపురంలో వాడవాడలా ఎల్ఈడి వెలుగులు. :

## సర్పంచ్ పెద్ది రమణయ్య-( రాయల్)



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** (మహాదేవపురం) మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవాపురం లో వాడవాడల ఎల్ఈడి విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో పలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి మరమ్మత్తులకు గురైనటువంటి విద్యుత్ బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడి బల్బులు అమర్చినట్లు తెలిపారు. మహదేవపురం గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ పెద్ది రమణయ్య సందర్శించి గ్రామంలోని మౌలిక వసతులతో పాటు వర్షాకాలంలో వీధిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పబ్లిక్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మరమ్మతులకు గురైనటువంటి వాటి స్థానంలో తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుత వర్షాకాలంలో విశసర్పాల సంచారం అధికంగా ఉంటుందన్న ప్రజల అభిప్రాయం మేరకు ఏ కాలనీలో గాని గ్రామంలోని చివరి గడప వరకు గానీ గాఢాంధకారం ఉండకూడదని భావించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టామని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

# రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల సుభద్రారెడ్డి..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం కే. బొల్లవరంగ్రామంలో పాణ్యం శాసనసభ్యురాలు .శ్రీమతి చరిత రెడ్డి ఆదేశాల మేరకు గ్రామం లో కూటమి ప్రభుత్వం లో తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి నాయకురాలు సోషల్ మీడియా ప్రతినిధి మరియు గ్రామ మాజీ సర్పంచ్ బి.సుభద్ర రెడ్డి,ఆమె మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్డు ప్రక్రియ గురించి డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా సరైన లబ్ధిదారులను గుర్తించి, అనర్హులు లబ్ధి పొందకుండా నివారిస్తుంది. వృద్ధులు మరియు వికలాంగులకు సౌలభ్యం: వృద్ధులు, వికలాంగుల వంటి ప్రత్యేక వర్గాల వారికి నేరుగా వారి ఇళ్ల వద్దకే కార్డులను అందిస్తారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ గా మార్చిన మన ప్రభుత్వంనికి ఎప్పటికీ ప్రజలు రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు ప్రజలు ప్రజలు పాల్గొన్నారు..

పల్లె వెలుగు
బుధవారం 15-10 -2025

# డీసీసీ పీఠం మల్లాడికి దక్కేనా ?

**పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న రామ్ రెడ్డి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించాలని వినతి**



ములుగు జిల్లా అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామంజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పీఠం దక్కేనా ? అనేది జిల్లాలో చర్చనీ అంశంగా మారింది. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా గుర్తింపు ఉన్న రామ్ రెడ్డికి ఇప్పటివరకు సరైన పదవి దక్కలేదని అతని అభిమానులు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న తనకు ఈసారి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని రామ్ రెడ్డి పార్టీ అధిష్టానానికి (పరిశీలకునికి) మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇప్పటివరకు ములుగు జిల్లాలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించగా, జిల్లా అధ్యక్ష పదవి తనకు కేటాయించాలని మల్లాడి రామ్ రెడ్డి కోరుతున్నారు. 1982 నుండి 1986 వరకు ఎన్ఎస్ యు ఐ జిల్లా కమిటీ లో పనిచేశారు. 1986 నుండి 1991 వరకు మండల కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. 1992 నుండి 1994 వరకు పాలంపేట పిఎసిఎస్ డైరెక్టర్గా విధులు నిర్వర్తించారు. 1995 నుండి 2003 వరకు పాలంపేట పిఎసిఎస్ చైర్మన్గా పనిచేశారు. 2003 నుండి 2010 వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 2010 నుండి 2014 వరకు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేశారు. 2015 నుండి భూపాలపల్లి లోక్సభ ఎన్నికల కోఆర్డినేటర్గా పార్టీకి సేవలు అందించారు. 2022 నుండి 2025 వరకు టీపీసీసీ సభ్యునిగా, ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష పాత్రను పోషించాడు. ప్రజా చైతన్య యాత్రలో పాల్గొనడమే కాక ప్రతిపక్ష పార్టీ హోదాలో ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చురుకుగా పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కర్ణాకర్ రెడ్డి పరామర్శ



భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో మేకల సలేంద్రం అనారోగ్యంతో మ ృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 3000. రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి వారి వెంట తొట్ల రాజగోల్ల,జాలిగాపు రవి,శ్రీ పెల్లి రమణాచారి,ఈదబోయిన గట్టయ్య,వెంగళ బుచ్చయ్య,మంగ గోపాల్,మంగరాజు,సమ్మయ్య,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీపై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి.. మోతీలాల్ నాయక్



వెల్దండ ,అక్టోబర్ 14, పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో 2025 అక్టోబర్ 15 బుధవారం ఉదయం 10:30 గంటలకు ఓటు చోరీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ , పీసీసీ మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు దేశంలో బీజేపీ పార్టీ ఓటు చోరీ తో మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి చేసిన ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ వెల్దండ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న సంతకాల సేకరణకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి.



కల్వకుర్తి, అక్టోబర్ 14, పల్లె వెలుగు దినపత్రిక: ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రతి గ్రామంలో 100 మందితో సంతకాల సేకరణ చేపట్టాలని ఏఐసీసీ ఆదేశించింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో మండలంలోని మార్చాల గ్రామంలో సర్పంచ్ బ ృంగి ఆనంద్ కుమార్, అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి లు సంతకాల సేకరణ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా బ ృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ఓట్ చోరీ చేసి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మార్చాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేశిరెడ్డి, జంగయ్య గౌడ్, దున్న. రామాంజనేయులు, ప్రేమ కుమార్,ఫక్రుద్దీన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన జీవనోపాదుల కల్పనకు మెప్మా అధికారులు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పట్టణ ప్రజలకు మెరుగైన జీవనోపాదుల కల్పనకు మెప్మా అధికారులు క ృషీ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు వివిధ వ్యాపారాల స్థాపనకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయించుకునేందుకు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక కుటుంబం, ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో 51 రకాల వ్యాపార యూనిట్ లకు సంబంధించిన బ్రోచర్ ను రూపొందించడం జరిగిందన్నారు. బ్రోచర్లను పట్టణ ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. వ్యాపారం చేయుటకు అశక్తి గలవారు ఆన్లైన్లో సులువుగా దరఖాస్తు చేసుకుని, ఒక మంచి ఆదాయ మార్గాన్ని ఇచ్చే వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

## పేద మెడిసిన్ విద్యార్థికి ల్యాప్టాప్ బహూకరణ...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ అక్టోబర్ 14 ( పల్లె వెలుగు ) : కల్వకుర్తి నియోజకవర్గం: కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నాగయ్య కూమరుడు మల్లేష్ జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థికి కల్వకుర్తి బిజెపి నియోజకవర్గం సీనియర్ నాయకుడు వెంకటాపురం మాజీ సర్పంచ్ బండెల రామ చంద్రా రెడ్డి తన స్వంత డబ్బు ?21 వేల రూపాయల విలువ గల ల్యాప్టాప్ ను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారి ఆచారి చేతల మీదుగా పేద మెడిసిన్ విద్యార్థి మల్లేష్ కు అందజేశారు.ఈసందరరేగా తల్లోజు ఆచారి, దాత రాంచంద్రారెడ్డి గార్లు మాట్లాడుతూ పేద విద్యార్థికి సహాయం చెయ్యడం వల్ల ఆ విద్యార్థి భవిష్యత్తులో బాగా రాణించి మరోకరికి సహాయం అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, రాంరెడ్డి, క ృష? మూర్తి, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు లబ్ధి కల్పిస్తాం.. చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 14 రాష్ట్రంలో బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు క ృషి చేస్తామని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ లోని గాయత్రీ సభ మంటపం ప్రాంగణంలో మంగళవారం రాత్రి జరిగినశ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**సీఎం గోత్రనామాలతో అర్చన..** ఈ సందరరేగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ల పేరుతో అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆళ్లగడ్డలో బ్రాహ్మణ సోదరులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన గురుతర బాధ్యతలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. వేద పండితులు పాణ్యం దక్షిణామూర్తి ఈ సందరరేగా మాట్లాడుతూ.. స్మార్తం, క్రమాంతం పూర్తి చేసుకున్న వేద పండితులకు టీటీడీ పారాయణం కింద లబ్ధి కల్పించాలని చైర్మన్ రాంప్రసాద్ ను కోరారు. ఈ విషయంపై కూడా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి నగర డోణ సుధీర్, ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గేమరాజు గణపతి రావు, క ృష?మూర్తి, రిటైర్డ్ జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్ పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేద్దాం. డాక్టర్ అగస్టిన్ రాజ్



జమ్మలమడుగు అక్టోబర్ 14 జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేద్దామని క్యాంబెల్ హాస్పిటల్ సూపర్డెంట్ అగస్టీన్ రాజ్. జిల్లా కార్యదర్శి గుర్రం డేవిడ్ లు క్యాంబెల్ హాస్పిటల్ నందు పోస్టర్స్ విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో చెకుముకి సైన్స్ సంబరాలను ప్రతి ఏటా 8, 9 10 వ తరగతి విద్యార్థుల్లో ఉన్నటువంటి స ృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ సంబరాలు నిర్వహిస్తున్నారని వారన్నారు. అలాగే మండల అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ... ఈ సైన్స్ సంబరాలు నాలుగు దశల్లో నిర్వహిస్తారని మొదటగా పాఠశాల స్థాయిఅక్టోబర్ 18, మండల స్థాయి నవంబర్ 1,జిల్లాస్థాయి నవంబర్ 23, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12 13 14 తేదీలలో నిర్వహిస్తారని వారు తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులతో ఈ పరీక్షను రాయించాలని వారు కోరారు. అలాగే ఈ పోస్టర్స్ విడుదలలో వినయ్ కుమార్, నాయకులు. హరి లో మండల , జె వి వి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు. డేవిడ్ రాజ్ జన విజ్ఞాన వేదిక జిల్లా. జిల్లా కార్యదర్శి. 9502494474

## తుడిచెర్లలో కడియం సురేష్ యాదవ్ కుమారుని రిసెప్షన్‌కు.. ప్రముఖులు

మండలం పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో కడియం సురేష్ యాదవ్ కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గం శాసన సభ్యులు గిత్త జై సూర్య, నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ గురుమూర్తి , రాష్ట్ర వడ్డెర సంఘం మాజీ చైర్మన్ దేవల్ల మురళి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందరరేగా రిసెప్షన్‌కు విచ్చేసిన అతిథులను, ముఖ్యంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, గురుమూర్తి, దేవల్ల మురళి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కడియం సురేష్ యాదవ్ కుమారుని వివాహ రిసెప్షన్ ప్రముఖులంతా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నీటి చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి,టిడిపి అధికార ప్రతినిధి సి. గిరీశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ రవికాంత్.

## భద్రాచలం లో గిరి ప్రదక్షిణలో అశేష జన సందోహంతో కిక్కిరిసిన భద్రగిరి

**తరలివెల్లిన చెల్పూర్ గ్రామము శ్రీ రామదాసు భక్తమండలి**



భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి: సీతారామచంద్ర స్వామి జన్మ నక్షత్రం సందరరేగా భద్రాచల పుణ్యక్షేత్రంలో గణపురం మండలం చల్పూర్ గ్రామ భక్త రామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో రామదాసు పదవతరం వారసులు శ్రీ కంచర్ల శ్రీనివాసరావు సమక్షంలో నిర్వహించిన గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల రామనామ సంకీర్తనలు కోలాటాలు న ృత్య ప్రదర్శన నడుమ అత్యంత కోలాహలంగా కనుల పండుగగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందరరేగా ఆలయ ఈవో,కంచర్ల శ్రీనివాసరావు రామదాసు భక్తి మండలి చెల్పూర్ వారి రామకోటి పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రామనామం విశ్వవ్యాప్తమని ఈ కార్యక్రమాన్ని రామయ్య దీవెనలతో నిర్వహించడం పూర్వజన్మ సుక ృతం అని పేర్కొన్నారు.కార్యక్రమానికి విశేషంగా సహకరించిన చెల్పూరు రామదాసు భక్తమండలి సభ్యులు మహిళా భక్తులు ఆలయ ఈవో ఏఈవోలు ఆలయ పూజారులు సిబ్బంది మీడియా సిబ్బందికి వారు క ృతజ్ఞతలు తెలిపారు.



## అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు -ఎస్ఐ బోరగాల అశోక్



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 14 జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో అక్రమ ఇసుక దందాపై ఎస్ఐ బోరగాల అశోక్ కన్నెర్ర చేశారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక దందాను కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందరరేగా హెచ్చరించారు. మండలంలోని పోతుగల్లు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందరరేగా సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్ల పై, యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ప్రజలు, ఉద్యోగులు పాల్గొనాలి



భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి: తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివ ృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఉండేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో రాష్ట్రంలో వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సర్క్యులర్ జారీ చేసింది. ఈ నెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే యొక్క లింక్ ను, క్యూ ఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్త ృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా రామ క్రిషా? రావు జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను అనే లింక్ ద్వారా పాల్గొనాలని సీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.




## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్**



భూపాలపల్లి అక్టోబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అని గణపురం మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ కోరారు.ఈ సందరరేగా మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం అగ్రకులాలకు మింగుడు పడడం లేదని ఈ సందరరేగా మాట్లాడారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కల్పించడంలో వెనుకడుగు వేస్తుందని తెలియజేశారు.ఈరోజు అన్ని పార్టీలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు వాళ్ల పార్టీల జెండాలు మోస్తూ అధికారంలోకి ఈ ఓసీలను తీసుకొస్తున్నారని బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారం వైపు ప్రయాణం సాగిస్తారని ఆలోచనతోనే ఇవాళ స్థానిక సంస్థ లలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పట్ల నిర్లక్ష్యంగా పార్టీల వ్యవరిస్తున్నాయని స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు చేస్తామని తెలిపారు.

# భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం పైన అవగాహన





**భూసార పరీక్షాఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి. డి ఆర్ సి ఇంచార్జి డి డి ఏ మర్రిపాటి.నాగరాజు**

**భూసార పరీక్షలు - రైతులకు వరం లాంటివి డి ఆర్ సి ఏవో పట్నం పద్మజ మరియు కె సుచిత్ర**

**భూసార పరీక్షలు - రైతుకు శ్రీరామ రక్ష అన్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

ముద్దనూరు అక్టోబర్ 14 పల్లె వెలుగు ముద్దనూరు మండలం లోని రాజుగురువాయపల్లె మరియు పెనికలపాడు గ్రామంలో భూసార పరిరక్షణ పథకం పైన మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడే విధానం పైన అవగాహన సమావేశంలో జిల్లా వనరుల కేంద్రం నుండి వచ్చిన డి డి ఏ ఇంచార్జ్ యమ్.నాగరాజు గారు మరియు వ్యవసాయ అధికారులు పట్నం పద్మజ గారు, కె సుచిత్ర గారు పాల్గోన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడీఏ యమ్ నాగరాజు మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడే విధానంలో మెళకువలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి సిపారస్ చేసిన మేరకే ఎరువులు వాడుకోవాలి అని సూచించారు.రైతులు విత్తనం వేసేటప్పుడు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలి అని సూచించారు.వ్యవసాయ అధికారిణి పట్నం పద్మజ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు.మట్టి నమూనాలు వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఆయా పంటలకు సిపారస్ చేసిన మేరకే ఎరువులు వాడుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి కె.సుచిత్ర మాట్లాడుతూ భూసార పరిక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అని తెలిపారు. భూమిలో ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయి అనేది భూసార పరీక్షా ఫలితాలు ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతుకు భూసార పరీక్షా రైతుకు శ్రీరామ రక్ష అన్నారు.ప్రతి రైతు ఫలితాలను అనుసరించి ఎరువులు వాడుకుంటె తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందేందుకు ఎంత గానో భూసార పరీక్షా పలితాలు ఉపయోగపడతాయి అన్నారు.ఆయా పంటలకు సిపారస్ చేసిన మేరకే ,సూచించిన మేరకే ఎరువులు వాడుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చును అన్నారు.తదుపరి ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్షా ఫలితాల పత్రాలను అందించారు .పాడి పంటలు నెల వారి మాసపత్రిక పుస్తకాలను రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్,నాగ మణి పక ృతి వ్యవసాయ విభాగం యల్ 1 యూనిట్ ఇంచార్జ్ రామ సుధ,సచివాలయ సిబ్బంది యాసిన్,అచ్యుతుడు, శ్వేతా, తదితర సిబ్బంది,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అప్ గ్రేడ్ సిఐ ఆర్ జీ సుబ్రమణ్యం ను కలిసిన -టిడిపి నేత కే ఎన్ పల్లి సురేష్, సర్పంచ్ నాగభూషణం





మడకశిర అక్టోబర్ 14: నియోజకవర్గం పరిధిలోని గుడిమండ మండలం కుంబర నాగేపల్లి గ్రామంలో మారమ్మ దేవి ఉత్సవాల దీపోత్సవ నిమిత్తం విడుదలకు హాజరైనటువంటి మడకశిర అర్బన్ సీఐ ఆర్ జి సుబ్రహ్మణ్యం ని మర్యాద పూర్వకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి కె ఎన్ పల్లి సురేష్ మరియు స్థానిక సర్పంచ్ నాగభూషణం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాత మారమ్మ దేవి ఉత్సవాలు గ్రామంలో ప్రశాంతంగా గ్రామ దేవత పండుగను జరుపుకోవాలని సిఐ సుబ్రహ్మణ్యం సూచించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగ కార్యక్రమాలు జరగాలని, అలానే శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ కుల్లాయప్ప మరియు పోలీస్ సిబ్బంది ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బీచ్ రిసార్ట్స్ కు మౌలిక వసతులు అభివ ృద్ధిపై అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 14 జిల్లాలో పర్యాటకం విస్తరించేలా మౌలిక వసతుల అభివ ృద్ధికి అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బీచ్ రిసార్ట్స్ కు మౌలిక వసతులు అభివ ృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకం విస్త ృతంగా అభివ ృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిలో భాగంగా సముద్ర తీర ప్రాంతాన్ని ఆనుకొని పర్యాటకం అభివ ృద్ధికి దోహదపడుతున్న రిసార్ట్స్ కు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రిసార్ట్స్ కు త్రీ ఫేజ్ విద్యుత్తు ఏర్పాటును 20 రోజుల లోపుగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వారికి అవసరమైన మంచినీటి సౌకర్యం, తదితర వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ పులి ఉషారాణి, నరసాపురం డిఈ మధు కుమార్, జిల్లా టూరిజం అధికారి అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, డిపిఓ ఎం రామ్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్, మొగల్తూరు తహసిల్దార్ రాజ్ కిషోర్, హరిత సహస్ర బీచ్ రిసార్ట్స్ ప్రతినిధి నాగేంద్ర, పోస్టల్ లైన్ రిసార్ట్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీ అభివ ృద్ధి



**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

నందికొట్కూరు అక్టోబర్ 14 ( పల్లె వెలుగు ) నందికొట్కూరు మున్సిపాలిటీ ని ప్రభుత్వ ప్రత్యేక నిధులతో పట్టణంలోని కేజీ రహదారిపై డివైడర్లు మరియు లైటింగ్ మరియు అభివ ృద్ధి కార్యక్రమాలు సుమారుగా 6 కోట్ల నిధులతో చేపట్టడం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివ ృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం నందికొట్కూరు మున్సిపాలిటీలో జై కిసాన్ పార్క్ నందు చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై పాల్గొన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను రాజకీయాలకు అతీతంగా అభివ ృద్ధి చేయుటలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్దాం అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలు అజెండా రూపంలో తీర్మానాల విషయంలో ఎక్కడ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అభివ ృద్ధి అజెండగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల తమ సమస్యలను పరిష్కారం కోసం విన్నవించినప్పుడు వారిని పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో మున్సిపాలి అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులను పట్టణంలోనే కేజీ రహదారి పై వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి శ్లోకా స్కూల్ జమ్మిచెట్టు వరకు డివైడర్లు మరియు లైటింగ్ పచ్చదనం కోసం ప్రతిపాదన లు సిద్ధం చేయడం జరిగిందని, నిధులు కూడా త్వరలోనే మంజూరు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. డివైడర్లు మరి లైటింగ్ కోసం మూడు కోట్ల ఖర్చు, మున్సిపల్ లోనే అన్ని వాళ్ళ అభివ ృద్ధి కోసం మరో మూడు కోట్లు రూపాయల ఖర్చుతో అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు సురక్షితమైన నీరు అందించడమే, కాకుండా అభివ ృద్ధి విషయంలో ముందుకెళ్లాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. మారుతి నగర్ కాలనీ నీటిముంపుకు గురవుతుందని ప్రత్యేక నిధులతో డ్రైనేజ్ కాలువ నిర్మాణం కోసం ఎమ్మెల్యే గారు చొరవ చూపాలని ఆయన కోరారు. అదేవిధంగా రెండో వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ సమావేశంలో మాట్లాడుతూ తమ వాడు నందు జంతువదశాలకు స్థలము మరియు వధ వద్ద క ృంగిపోయిన కాలువ నిర్మాణ పనులకు, కుక్కల బెడద కు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ అబ్దుల్ గఫార్, శ్రీనివాసన్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న రాజు, రాహుఫ్, షేక్ నాయబ్, అల్లూరి క్రిష?, ధర్మరెడ్డి, లాలు ప్రసాద్, దీశెట్టి సుమలత, వీర బొమ్మ రూప దేవి, రాధిక, సుజాత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నకిలీ మద్యం బాటిల్ ను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్.. మద్యం ప్రియులు యాప్ ను డౌన్లోడ్ చేసుకోండి ఎక్సైజ్ సీఐ సతీష్, ఎస్ఐ కమలాకర్



బనగానపల్లె అక్టోబర్ 14 మద్యం ప్రియులు మద్యం దుకాణాల వద్ద మద్యం తీసుకునే ముందు అది కల్తీ యా లేక నాణ్యమైనదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వం వారు తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని బనగానపల్లె ఎక్సైజ్ సీఐ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం బాటిల్ నాణ్యతను తెలుసుకోవడానికి వీలవుతుందని అలాగే అది కల్తీ మద్యమా ప్రభుత్వం తయారుచేసిన మద్యమా అన్న విషయాన్ని తెలుసుకోవడానికి వీలుగా ఈ యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకరావడం జరిగిందని సీఐ సతీష్ ఎస్సై కమలాకర్ లు తెలిపారు. కనుక మద్యం ప్రియులు ప్రతి ఒక్కరూ చరవాణిలో ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకుని మద్యం దుకాణాలలో కొనుగోలు చేస్తున్నటువంటి మద్యం బాటిల్ను స్కాన్ చేస్తే నాణ్యత ఉన్న బాటలా కాదా అన్న విషయం అక్కడికక్కడే తెలుస్తుందని వారు చెప్పారు. అలాగే బెల్ట్ షాపులు గాని నాటు సారా గాని అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిస్తే తమకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచి నియంత్రణ చేపడతామని సీఐ తెలిపారు.నకిలీ మద్యం అమ్మిన 8008828467,9440902589 నంబర్ల పై సంప్రదించవలసిందిగా కోరారు.

# రాయలసీమ హక్కుల అమలుకు తక్షణ కార్యాచరణ చేపట్టండి.

**- ప్రధాని మోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . పల్లె వెలుగు :గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 16న ఉమ్మడి కర్నూలు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. ఈ పర్యటన నేపథ్యంలో రాయలసీమ ప్రాంతానికి చట్టబద్ధంగా కల్పించబడిన హక్కులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని మెయిల్ ద్వారా పంపారు.మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొజ్జా మాట్లాడుతూ రాయలసీమ సమగ్ర అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాల్సిన కీలక అంశాలను లేఖలో పొందుపరిచినట్లుగా ఆయన తెలిపారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ప్రత్యేక ప్యాకేజీ తక్షణమే విడుదల చేయాలనీ

?రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు గడిచినా, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కేటాయించిన ప్రత్యేక ప్యాకేజీ నిధులను కేంద్రం విడుదల చేయడంలో విఫలమైందనీ, ?ఈ నిధులను వెంటనే విడుదల చేసి, రాయలసీమలో "పర్యావరణ పరిరక్షణ కమిషన్" ఏర్పాటు చేయాలని లేఖలో బొజ్జా విజ్ఞప్తి చేసారు. దీని ద్వారా చెరువుల నిర్మాణం-పునరుద్ధరణ, వాటిని వాగులు, వంకలు, కాలువలతో అనుసంధానం చేయాలని సామాజిక అడవుల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ చేసి, పెన్నా నదిని పునరుద్ధరణ చేసే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.కేంద్రీక ృత అభివ ృద్ధి విధానాన్ని పాలకులు ఎంచుకోవడం వల్ల ఏర్పడిన నిధుల కొరత వలన ?రాష్ట్ర విభజన చట్టం హక్కులు కల్పించిన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ



ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైందని, ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని, తగిన నిధులను విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానికి ఉత్తరంలో బొజ్జా విజ్ఞప్తి చేశారు.విభజన చట్టంలోని పేర్కొన్న కడప ఉక్కు జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, హైకోర్టు లను రాయలసీమలో ఏర్పాటు చేయాలని ఈ ఉత్తరంలో బొజ్జా కోరారు.

## పీఎం వి బి ఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష: కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 14, పల్లె వెలుగు ప్రధానమంత్రి వికసిప్ భారత్ రోజ్ గార్ యోజన పథకంపై ప్రైవేట్ రంగం యాజమాన్యాలకు విస్త ృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎంవిబిఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన పథకాన్ని భారత ప్రధాని ఆగస్టు 1,2025న ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి వికసిత్త భారత రోజ్గార్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. 2025 ఆగస్టు ఒకటి నుండి 2027 జులై 31 మధ్యకాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి అన్నారు. తొలిసారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి ఒక నెల ఈపీఎఫ్ వేతన మొత్తాన్ని 15 వేల వరకు రెండు విడతలలో అందించడం జరుగుతుందన్నారు. ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న సంస్థలు కనీసం 6 నెలల పాటు నిరంతర ప్రాతిపదికన కనీసం ఇద్దరు నుండి 5 మంది అదనపు ఉద్యోగులను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రైవేటు రంగ సంస్థలు ఈపీఎఫ్ పోర్టల్లో ఎంప్లాయ్ లాగిన్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దీనికి జీఎస్టీ, పాన్, బ్యాంక్ అకౌంట్ జత చేయాలన్నారు. ఈ పథకం అన్ని రంగాల్లో ముఖ్యంగా తయారీ రంగంలో ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అలాగే మొదటిసారిగా ఉద్యోగం లో చేరే యువతకు ప్రోత్సాహాలను అందిస్తుందన్నారు. దేశంలోని శ్రామిక శక్తినంతటని అధికారిక రంగంలోనికి మార్చడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. ఈ సమావేశంలో భీమవరం పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి. ఎలీషా రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి వి.వరలక్ష్మి, సహాయ ఉపాధి కల్పనాధికారి పి.నిరుపమ, యంగ్ ప్రొఫెషనల్ ఎం.కృషా?రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ నీటితో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం


ప్రస్తుత జీవన విధానంలో స్వఛమైన తాగునీరు మనిషి మౌలిక హక్కు మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఆధారస్తంభం కూడా. అయితే, ఇటీవల కాలంలో పట్టణాలు, నగరాల పరిసర ప్రాంతాలలో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ తాగునీటి ప్లాంట్లు ప్రజారోగ్యంపై ఘోరమైన ముప్పును స ృష్టిస్తున్నాయి. అనుమతి లేకుండా, పరిశుభ్రతా ప్రమాణాలను పక్కన పెట్టి వ్యాపారం చేస్తున్న ఈ సంస్థలు ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు ు మన ఆరోగ్య వ్యవస్థను లోపల నుంచే దెబ్బతీసే మౌన విపత్తు.ఈ నకిలీ ప్లాంట్లలో శుద్ధి ప్రక్రియ పేరు మాత్రమే. చాలాచోట్ల రీవర్స్ ఆస్మోసిస్ వంటి శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించడం లేదు. సాధారణ పంపు నీటిని రసాయనాలు, క్లోరిన్ కలిపి సీసాల్లో నింపి "మినరల్ వాటర్" పేరుతో విక్రయిస్తున్నారు. ఈ నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లు, రసాయన కాలుష్యాలు, భారీ లోహాలు వంటి అనేక ప్రమాదకర మూలకాలు ఉండే అవకాశం ఎక్కువ. ఇటువంటి కలుషిత నీటిని తాగడం వలన టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయి. చిన్నారులు, వ ృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు వీటి బారిన ఎక్కువగా పడుతున్నారు. ఈ నకిలీ నీరు ప్రజల ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్నీ దెబ్బతీస్తోంది.ఈ వ్యాపారం విస్తరించడానికి ప్రధాన కారణం అధిక లాభాల వేట. తక్కువ పెట్టుబడితో నీటిని నింపి అమ్మడం ద్వారా కోట్లు సంపాదించాలనే దురాశే దీనికి ప్రేరణ. ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థలో సమన్వయం లేకపోవడం, తనిఖీలు జరగకపోవడం, చట్టపరమైన లోపాలు ఉండటంతో ఈ అనైతిక వ్యాపారానికి బలమైన వెన్నుదన్నుగా మారాయి. ప్రజల్లో స్వఛమైన నీటిని గుర్తించే అవగాహన లేకపోవడంతో నకిలీ ఉత్పత్తులు సులభంగా చెలామణి అవుతున్నాయి. తక్కువ ధర అనే ఆకర్షణతో సాధారణ ప్రజలు తెలియకుండానే ఈ నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ ముప్పును అరికట్టడానికి ప్రభుత్వం బలమైన చర్యలు చేపట్టాలి. ఆహార భద్రతా సంస్థలు, స్థానిక మున్సిపల్ సంస్థలు సంయుక్తంగా తరచుగా తనిఖీలు నిర్వహించాలి. అనుమతి లేని ప్లాంట్లను తక్షణమే మూసివేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని హానిచేసిన వారిపై కఠినమైన శిక్షలు విధించి, నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. ప్రతి తాగునీటి ఉత్పత్తి కేంద్రం భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నీటి నాణ్యతా పరీక్షా ఫలితాలను ప్రతి ప్లాంటు బహిరంగంగా ప్రదర్శించాలి.ప్రజలు నకిలీ ప్లాంట్లను గుర్తించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్లైన్ లేదా ఆన్లైన్ వేదికను ఏర్పాటు చేయాలి. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్త ృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అసలు మినరల్ వాటర్ మరియు నకిలీ ఉత్పత్తులను గుర్తించే పద్ధతులపై స్పష్టమైన సమాచారాన్ని అందించాలి.ముగింపులో, నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల వ్యాపారం మన సమాజం ఎదుర్కొంటున్న ఒక ప్రమాదకర వాస్తవం. ఇది కేవలం చట్టపరమైన సమస్య కాదు ు ప్రజల ఆరోగ్యంపై బాంబు పేల్చినట్టే. ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రభుత్వ యంత్రాంగం కఠినమైన సంకల్పంతో ముందుకు రావాలి. స్వఛమైన నీటిని అందించడం అనేది కేవలం సేవ కాదు ు అది ప్రజల పట్ల ఉన్న పవిత్ర బాధ్యత.

# గూగుల్ తో ఒప్పందంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.

**- రాష్ట్ర ఐటీ అభివృద్ధిలో గూగుల్ పెట్టుబడి ఒక గేమ్ చేంజర్.**

**- మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్.**

**- సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కష్టం ఫలిస్తోంది.**




ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్ 14: పల్లె వెలుగు ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ ఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని , ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు చంద్రబాబు నాయుడుతోపాటు నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత 16 నెలల్లోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని, ఇప్పుడు గూగుల్ డేటా కంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్ లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది, ఇక్కడ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం జరుగుతుందని,



దీనితో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనుందని సంతోషం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీ, నేడు విశాఖపట్నంకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ గారికి ఈ సందరరేగా మనస్పూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# అక్టోబర్ 14 నుండి ఘనంగా ప్రారంభమైన భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్

**ప్రదర్శనను తిలకించిన రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. జువ్వలపాలెం రోడ్ లోని కాస్మాపాలిటన్ క్లబ్ నందు భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్ అక్టోబర్ 19 వరకు కొనసాగుతుంది.**



భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 14,పల్లె వెలుగు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్న జీఎస్టీ ఫలాల ప్రచారాన్ని జన బహుళ్య%శీ%లోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ అన్నారు జువ్వలపాలెం రోడ్డులోని కాస్మోపాలిటన్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్ ను రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన అన్ని షాపులలో ప్రదర్శించిన వస్తువులను పరిశీలించి జీఎస్టీ తగ్గింపు పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల మోటర్ బైక్ ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి ప్రయోజనాలను అనేక విధాలుగా కలుగ చేయడం జరిగిందన్నారు. బెనిఫిట్ బజార్ నందు ప్రదర్శన, అమ్మకం ఐదు రోజులపాటు కొనసాగుతాయని, నచ్చిన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం కూడా ప్రజలు సద్వినియోగం చేసుకుంటూనే అవగాహన కూడా ఏర్పరచుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై పెద్ద మొత్తంలో జిఎస్టి తగ్గిందని, దీనిపై అవగాహన కలిగించడానికి రైతులను జిఎస్టి బజార్ తీసుకువచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంఘాల అత్పత్తులు, చేనేత పరిశ్రమల ఉత్పత్తులు వినియోగించేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపుతో వచ్చిన ఆర్థిక లాభంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో జీఎస్టీ స్లాబ్ లను పెద్ద మొత్తంలో తగ్గించడం జరిగిందని, ఈ విషయం ప్రజల్లోనికి తీసుకెళ్లడానికి గ్రామ గ్రామాన ఇంటింటా ప్రచారాన్ని చేయడం జరిగింది అన్నారు. నేడు ప్రారంభించిన భీమవరం సూపర్ జీఎస్టీ బెనిఫిట్ బజారు కాస్మోపాలిటన్ క్లబ్ నందు అక్టోబర్ 19 వరకు కొనసాగుతుందన్నారు. అన్ని రకాల వస్తువులను ప్రదర్శించడం జరుగుతుందని, అమ్మకాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బెనిఫెట్ బజార్ను సందర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు మూడు వారాలుగా వివిధ కేటగిరిలలో జిఎస్టి తగ్గింపు ప్రచారాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నాలుగో వారం అన్ని ప్రొడక్షను ఒకే ప్రాంతంలో ఉంచి అవగాహనతో పాటు అమ్మకాలనీ కూడా చేపట్టడం జరిగిందని, దీనినే సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అక్టోబర్ 19న కాస్మోపాలిటన్ క్లబ్ లోనే దియా ఫెస్టివల్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. భీమవరం బెనిఫిట్ బజార్ లోగోను రాజ్యసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ టి.సుశీల, భీమవరం ఆర్టీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, తహసిల్దార్ రావి రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు, షాపుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు సింగిల్ విండో ద్వారా త్వరితగతిన అనుమతులు మంజూరు చెయ్యాలి.

**జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పెట్టుబడిదారులను ఆకర్షించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఒక కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలి. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 14 పల్లె వెలుగు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటి సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను శాఖలు వారీగా సుదీరంగా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులను మరింత పెంచి, నాణ్యత, అందమైన ప్యాకింగులు, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజనులకు అధిక లాభాలను వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు 200 మంజూరు కాగా ఈ సంవత్సరం 165 లక్ష్యం కాగా, వచ్చే సమావేశానికి 100 యూనిట్లు తగ్గకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుని, అందుకు సంబంధించిన ఫొటోస్, నివేదికను అందజేయాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ పార్కులు నిర్మాణాలు వేగవంతం చెయ్యాలని, ఇంకా నిర్మాణంలో ఉన్నవి ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అలాగే మంజూరు చేసిన ప్రతి యూనిట్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎళీలీణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీరకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో పెద్ద ఎత్తున ఈ నెలాఖరులోగా సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని అధికారులు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష?మూర్తి, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె.అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్. జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖరు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమలు సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ సమస్యలతో మోడీకి ఘన స్వాగతం

**రాయలసీమ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన బీజేపీ**

**విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి**



డోన్, అక్టోబర్ 14. రాయలసీమ ప్రాంత అభివృద్ధి పేరుతో బీజేపీ పార్టీ చేస్తున్న మోసాన్ని రాయలసీమ ప్రజలు, మేధావులు, యువత ప్రశ్నించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు సమస్యలు దేశ ప్రధాన మంత్రి మోడీకి తెలియవా? అని ప్రశ్నించారు. బీజేపీ రూపొందించిన "రాయలసీమ డిక్లరేషన్" పేరు తో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న పార్టీగా బీజేపీ నిలిచిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1990%--%91లో రాయలసీమ అభివృద్ధి కోసం బీజేపీ పాదయాత్ర చేపట్టినా, ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి ఎటువంటి ప్రయోజనం కలగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 14 పాయింట్ల రాయలసీమ డిక్లరేషన్ పేరిట నాలుగు జిల్లాల్లో మీటింగ్లు నిర్వహించి ప్రజలను మోసం చేశారని, ప్రాంత అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. అలాగే జీఎస్టీ ప్రవేశపెట్టింది, పెంచింది, తగ్గించింది కూడా బీజేపీనే అని గుర్తు చేస్తూ, "అయితే దానికి పండగ ఎందుకు?" అని ప్రశ్నించారు. రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేస్తామని మోడీ గారు ఈనెల 16న జరగబోయే జీఎస్టీ సభలో హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## గో బ్యాక్ నరేంద్ర మోడీ.. సీపీఐ, సీపిఎం నిరసన




బనగానపల్లె అక్టోబర్ 14 ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన కు వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను వామపక్షాలు తమ నిరసన ద్వారా వ్యతిరేకించాయి. నరేంద్రమోడీ గో బ్యాక్ అంటూ బనగానపల్లె లో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ . రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు,రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడపజిల్లా లో ఉ క్కు పరిశ్రమ ప్రారంభం చేయాలని. సిద్దేశ్వరం అలుగునిర్మానం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేయడం ప్రభుత్వ సంస్థల ప్రైవేటుపరం ఆపాలని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీఎం నరేంద్ర మోడీ పర్యటన ను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ సుబ్బారెడ్డి సిపిఎం నాయకులు సుబ్బయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. ఎర్రిస్వామి సిపిఐ మండల సమితి శివ నాగయ్య, ఖాదర్, సుబ్రహ్మణ్యం సిపిఐ నాయకులు గంగన్న సిపిఎం నాయకులు దస్తగిరి వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం కేసు పై సిబిఐ విచారణ జరిపించాలి

**పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్**



పోరుమామిళ్ల అక్టోబర్ 14 అన్నమయ్య జిల్లా మొలకలచెరువు సమీపంలో బయటపడిన కల్తీ మద్యం ఫ్యాక్టరీతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేగింది. ఈ ఘటనలో కోట్ల రూపాయల విలువైన కల్తీ మద్యం స్వాధీనం కాగా, అక్కడ పనిచేస్తున్న బీహార్ కూలీలు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ "కల్తీ మద్యం వ్యవహారంపై ఈ ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలి" అని డిమాండ్ చేశారు. టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అద్దేపల్లి జనార్ధన్రావుకు టిడిపి పెద్దల లింకులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, పెద్ద నాయకులు భయంతో హడలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆఫ్రికా నుంచి తిరిగి వస్తూ జనార్ధన్రావు ఫోన్ పోయిందని చెప్పడం కూడా అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. నాగార్జున రెడ్డి ఇంకా మాట్లాడుతూ "ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరులో చేసిన వ్యాఖ్యలు చూస్తే, నకిలీ మద్యం తయారు చేసిన వారిపై ఆగ్రహం చూపినట్లుగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవానికి పెద్ద నాయకుల బండారం బయటపడకుండా మాయచేస్తున్నట్టుగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, ఏలూరులో పట్టుబడిన కల్తీ మద్యం రాష్ట్రవ్యాప్తంగా సరఫరా అయినట్లు స్పష్టమవుతోంది" అని అన్నారు. "సిట్ విచారణతో అసలైన నిందితులు బయటపడతారనే భయంతో అమాయకులపై కేసును పక్కదోవ పట్టించడానికి కుట్ర జరుగుతోంది. అందుకే ఈ వ్యవహారాన్ని సిబిఐ చేత విచారింపజేయడం ద్వారానే నిజాలు వెలుగులోకి వస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు.

## డోన్లో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**మోడీని గద్దె దింపుదాం పిలుపుతో నినాదాలు**

డోన్, అక్టోబర్ 14. రాహుల్ గాంధీ పిలుపు మేరకు "ఓట్ చోర్ గద్దిచోడ్" అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం భాగంగా డోన్లో ఎన్ఎస్యూఐ నాయకుడు తెలుగు విజయ్కుమార్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డోన్లోని కాలేజీలు, పాత బస్టాండ్, గుత్తి రోడ్ పరిసరాల్లో విద్యార్థులు, ప్రజలతో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ నాయకులు సుబ్బు యాదవ్, యాగంటి విద్యార్థి నాయకులు మధు, మాబు, దాదా ఖలేందర్, నవీన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని, విభజన హామీలను అమలు చేయలేదని, ప్రత్యేక హెూదా ఇస్తామన్న మాటను నిలబెట్టుకోలేదని తీవ్రంగా విమర్శించారు. జీఎస్టీ విధానంతో దేశంలోని నిరుపేదలపై భారాన్ని మోపి, ఇప్పుడు తగ్గించామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ వర్గాలకు అప్పగించారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో మోసం చేశారని, నల్లధనాన్ని వెలికితీస్తానంటూ అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని కార్పొరేట్ వర్గాల చేతుల్లోకి అప్పగించి ప్రజలకు ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్నూలులో జరగబోయే బహిరంగ సభలో ఎన్ఎస్యూఐ తరఫున మోడీని అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.



పల్లె వెలుగు
బుధవారం 15-10 -2025

# అన్ని అర్హతలు ఉన్న ఒకేషనల్ కాలేజ్ లెక్చరర్ లకు న్యాయస్థానం ద్వారా రెగ్యులరైజేషన్ సాధించి తీరుతాం.

**ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల్లో రెగ్యులర్ కాని వారి ప్రస్తావన తేవడం సిగ్గుచేటు. ఒకేషనల్ క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రవిశంకర్.**

**కేసముద్రం, అక్టోబర్ 14 పల్లె వెలుగు** ఒకేషనల్ క్వాలిఫైడ్ లెక్చరర్స్ పై గత ప్రభుత్వం మానవతా ద ృక్పథం చూపలేదని, మా వద్ద డబ్బులు, అప్పటి మినిస్టర్ ల వద్ద, అధికారుల వద్ద పలుకుబడి ఉండి ఉంటే మేము కూడా రెగ్యులర్ అయ్యే వాళ్ళమని క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రవిశంకర్ దుయ్యబట్టారు. మాకు రెగ్యులర్ చేపిస్తామని మమ్మల్ని వెంట తిప్పుకున్నవారే నేడు నీతులు వల్లించడం సిగ్గు చేటన్నారు. మాకు తెలంగాణ బైఫరకేషన్ సమయాన కమలనాథన్ కమిటీ తెలంగాణ ఒకేషనల్ కు 842 శాంక్షన్ పోస్ట్ లు కేటాయించిన కానీ ఇప్పుడు 613 పోస్ట్ లు ఉన్నట్లు చూపిస్తున్నారు. అధికారుల తప్పుల వలన పోస్ట్ లు దారిమల్లి ఇప్పుడు లేవు అంటున్నారు. మా పోస్ట్ లు వేరే గ్రూప్ లలో ఉన్నాయని చెప్పుతున్నారు. వాటిని కన్వర్ట్ చేసి రెగ్యులర్ చెయ్యండి అని రెగ్యులర్ కానీ వోకేషనల్ అధ్యాపక ఆడపడుచులు, అక్క చెల్లెళ్ళు అందరూ గత ప్రభుత్వ మంత్రి హరీష్ రావు ఇంట్లో కూర్చొని రాఖీ పౌర?మి రోజు కన్నీటి పర్యంతమైనా అతడి మనసు కరగలేదని, మమ్మల్ని కావాలని చిన్నచూపు చూశారని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవో 16 కొట్టి వేస్తున్నట్టు సమాచారం లేదని, ఒకవేళ ఉండి ఉంటే మేము డివిజనల్ బెంచ్ కు మా క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ వాదన వినిపించి ఉండేవారిమని అన్నారు. ఇప్పటికైనా ఆర్టికల్ 14 ఉల్లంఘించి జరిగిన నియామకాలను మేము ప్రశ్నిస్తామన్నారు. తమకు కూడ సమానత్వపు హక్కు దక్కేవరకు విశ్రమించకుండా పోరాడుతామన్నారు. కోర్టు ద్వారానే రెగ్యులర్ అయ్యేందుకు న్యాయస్థానాల్లో పోరాడుతున్నామని, సమానత్వపు హక్కును సాధించి తీరుతామని పేర్కొన్నారు. కొన్ని సంఘాలు తమకు సహాయం చేయకపోగా హానిచేసిన సందరాౖలు కూడా ఉన్నాయన్నారు. మీరు అన్నట్లుగా మా దగ్గర డబ్బులు లేక మేము రెగ్యులర్ కాలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుందని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు నుండి రెగ్యులర్ అయినా వారి లాగే మేము వాళ్ళతో పాటే జాయిన్ అయ్యాము. ఇంకా రెగ్యులర్ కానీ మేము రోస్టర్ సిస్టం పాటిస్తూ, రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆర్ జె డి నోటిఫికేషన్ ఇస్తే జాయిన్ అయిన వాళ్ళము మాలో 90 శాతం ఉన్నాము. కానీ 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న మమ్మల్ని పోస్ట్ లు లేవు అని రెగ్యులర్ చెయ్యలేదు. పోస్ట్ లు లేకుండ 20 సంవత్సరాల నుండి ఎలా తమతో విద్యాబోధన చేపించుకున్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. రెగ్యులర్ అయిన వాళ్లలో కొందరికి పోస్ట్ లు లేకున్నా 2017లో 170 జి.ఓ ప్రకారం పోస్టు శాంక్షన్ చేసి 16 జి.ఓ కు విరుద్ధంగా రెగ్యులర్ చేశారు, బాండ్ లేని వాళ్ళని, వేరే స్టేట్ లొ డిస్టెన్స్ లో చదివిన వారిని, లెక్చరర్ పోస్ట్ లలో జాయిన్ అయ్యాక క్వాలిఫికేషన్ తెచ్చుకున్న వాళ్ళని, పెర్సెంటేజ్ తక్కువగా ఉన్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేశారు, కానీ ఒకేషనల్ లో అన్ని అర్హతలు ఉన్న, ఉస్మానియా, కాకతీయ, నాగార్జున యూనివర్సిటీ లలో రెగ్యులర్ కోర్స్ లు చదివినా, ఇంటర్ బోర్డు వాళ్ళు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా జాయిన్ అయినా మమ్మల్ని రెగ్యులర్ చెయ్యక పోవడం వలన వాళ్ళు నిజంగా డబ్బులు ఇచ్చి రెగ్యులర్ అయ్యారేమో అనే అనుమానం కలుగుతుందన్నారు. మాకు అన్ని అర్హతలు ఉన్నాయి, మాకు ఏమి ప్రాబ్లమ్ లేదు కావున మేము రెగ్యులర్ అవుతాం అని ఎలాంటి పైరవి చేసుకోలేదు, ఎవ్వరికి డబ్బులు ఇవ్వలేదు. ఏ మినిస్టర్ ను కలవలేదు ఆలా చెయ్యడం వలన నెమో అన్ని అర్హతలు ఉండి మేము ఇప్పుడు రెగ్యులర్ కాకుండా మిగిలి పోయినం అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్



రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు కలిస్తే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి బహిరంగ లేఖ వ్రాసారు. ఇంతమందిని రెగ్యులర్ చేసి 411 మందిని ఎందుకు రెగ్యులర్ చెయ్యలేదు అని, అయినా అప్పటి ప్రభుత్వం రెగ్యులర్ చెయ్యలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి మా క్వాలిఫికేషన్, సర్టిఫికెట్ లు మరోసారి చెక్ చేపించి మమ్మల్ని రెగ్యులర్ చేపించగలరని వేడుకుంటున్నాము. మీరు ప్రజా ప్రభుత్వం అని, ఆడవాళ్లకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నారు. రెగ్యులర్ కాకుండా ఉన్న మా 411 మంది లెక్చరర్ లలో 225 మహిళలే ఉన్నారు. రెగ్యులర్ అయిన వాళ్ళతో పాటు జాయిన్ అయ్యి అన్ని అర్హతలు ఉన్న రెగ్యులర్ కాక మానసికంగా క్రుంగి 5 గురు లెక్చరర్ లు చనిపోయారు. మానసికంగా బాధ పడుతున్న మాకు న్యాయం చెయ్యగలరని ముఖ్యమంత్రిని వేడుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా ఒకేషనల్ అధ్యాపకుల పట్ల చిన్నచూపు పక్కనపెట్టి గత ప్రభుత్వం చేసిన తప్పును ఈ ప్రజా ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. తమను తక్షణమే రెగ్యులర్ చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. ఖిలా వరంగల్, గీసుకొండ మండల కమిటీల నియామకం

**ఖిలా వరంగల్ మండల అధ్యక్షులుగా కనుకుంట్ల దిలీప్**

**గీసుకొండ మండల అధ్యక్షులుగా వనపర్తి సర్వేశ్వర్**

**నియామక పత్రాలు అందించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు**




**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( పల్లె వెలుగు** జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం జిల్లాలోని ఖిలా వరంగల్ మరియు గీసుకొండ మండల కమిటీ ఎన్నిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఖిలా వరంగల్ మండల కమిటీ అధ్యక్షులుగా కనుకుంట్ల దిలీప్ ని మరియు గీసుగొండ మండల అధ్యక్షునిగా వనపర్తి సర్వేశ్వర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఖిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండబత్తిని పవన్., ఉపాధ్యక్షులుగా సాంబే సంపత్, ప్రచార కార్యదర్శిగా నమాని సాయి పవన్, ని ఖిలా వరంగల్ మండల్ కమిటీగా నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం చేస్తున్న పోరాటంలో నీతి నిజాయితీగా రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా మండల అధ్యక్షునిగా నియామకమైన కనుకుంట్ల దిలీప్ గారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం మరియు కమిటీ నియమ నిబంధనలకు లోబడి మా యొక్క విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర ఈసీ సభ్యులు జవహర్లాల్ నెహ్రూ నాయక్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు కోమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నాయకపోడు లక్ష్మీ దేవర్లకు విడదీ సత్రాన్ని ఏర్పాటు చేయాలి

**జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన ఆదివాసి నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్**



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( పల్లె వెలుగు)** ఆదివాసి నాయకుడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ హైదరాబాద్ లోని మాదాపూర్ కార్యాలయం లోని జాతీయ ఎస్టీ కమిషన్ కలసి వినతి పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూ సమ్మక్క సారల మహా జాతరను పురస్కరించుకొని మేడారం మహా జాతరలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సమ్మక్క సారలమ్మ కు ఆడబిడ్డ అయినా ఆదివాసి నాయకపోడ్ కులదైవం ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవరా ప్రతి మేడారం మహా జాతరకు జంపన వాగులో స్నానం ఆచరించి తథానంతరం సమ్మక్క సారమ్మ గద్దలను ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి తథానంతరం లక్ష్మీ దేవర్లు చెట్టుకు పుట్టకు ఎక్కడపడితే అక్కడ దేవర్లకు ఒక స్థానం అంటూ లేకుండా జనావాసంలో తొక్కుటలో ఉండటం జరుగుతుంది దీనివల్ల ఆదివాసి నాయకపోడ్ కులస్తులకు కీడు సంభవించే అవకాశం ఉందని ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు పెద్దలు భావిస్తున్నారు . కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్ష్మీ దేవర్లు మేడారం మహా జాతరకు దాదాపుగా 150కి పైగా లక్ష్మీదేవర్లు మహా జాతరను ఆచరించే మొక్కలు అప్పజెప్పడం జరుగుతుంది కావున ఈ మొక్కలు అప్పజెప్పిన అనంతరం లక్ష్మీ దేవర్ల విడతి సత్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా జాటోత్ హుస్సేన్ నాయక్ వారు కోరడం జరిగింది. అదే విధంగా ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద అభివ ృద్ధి చేసేవిధంగా కార్యాచరణ చేయవలసిందిగా కోరారు . గట్టమ్మ దేవాలయానికి కావలసిన నిధులను వెంటనే రిలీజ్ చేయాలని కోరడం జరిగింది.

## వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.

### షీ టీం ఎస్సై సునంద.




**కేసముద్రం, అక్టోబర్ 14పల్లె వెలుగు** అపరిచితుల ఫోన్ కాల్స్కి ఎవరు కూడా వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, అమ్మాయిలకు ఎక్కడైనా ఎప్పుడైనా వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం కేసముద్రం పిఎస్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై ద ృష్టి సారించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యమని తెలిపారు. సమాజంలో మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందరాౖల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్:8712656935, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ:1930 లలో సంప్రదించాలన్నారు. అలాగే విద్యార్థినిలు టి- సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలియజేస్తూ అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడినా అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా, బాలల రక్షణ చట్టాల గురించి, మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం జి.శ్రీనివాస్, కాలేజీ, స్కూల్ అధ్యాపక బ ృందం, షీ టీం సిబ్బంది ఎఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, మహిళా కానిస్టేబుల్ లు అరుణ, పార్వతీ, భరోసా రేణుక, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక పై అధికారులకు సమీక్ష: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 14పల్లె వెలుగు.** జిల్లాలో పీఎంఏజీవై ఆదర్శ గ్రామాలకు సంబంధించి గ్రామ అభివ ృద్ధి ప్రణాళికను రూపొందించి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద గ్రామాల అభివ ృద్ధికి ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 11 గ్రామాలను, రెండో విడత 14 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసి 11 గ్రామాలకు బడ్జెట్ను కేటాయించడం జరిగిందని తెలిపారు. 11 గ్రామాల్లో పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. రెండు విడతలుగా ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామాభివ ృద్ధి ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి పనులను ప్రారంభించారని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎం.శ్రీహరి, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, ఇన్చార్జి జిలా ఎస్సీ వెలేౌర్ అధికారి ఏ.సూరిబాబు, డీఈవో ఇ. నారాయణ, డి ఆర్ డి ఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి - వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్, 14 పల్లె వెలుగు** జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం సాయంత్రం ఈ-పంట, ఈ- కెవైసి లపై వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 4. 92 లక్షల ఎకరాలకు సంబంధించి ఈ - పంట నమోదు చేయాల్సి ఉండగా, 96. 6 శాతం 4. 77 లక్షల ఎకరాలలో పూర్తి చేసి, రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామన్నారు. దీనిలో 1. 85 లక్షల ఎకరాలలో వరి సాగు ఉన్నదన్నారు. అదేవిధంగా ఈ-కెవైసి కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను, వరదలు వంటి ప్రక ృతి వైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ-పంట, ఈ- కెవైసి నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ-పంట, ఈ- కెవైసి లపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ-పంట, ఈ- కెవైసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి లు, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో అక్టోబర్ 14: పల్లె వెలుగు** కడప నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు దేశంలోని వాయుకాలుష్యం కలిగిన 132 నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్దముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు. వాటిలో కడప నగరం ఒకటని, ఈ ప్రాంతంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణకు నగరంలో పెద్దఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



## మంచి మనస్సు కలిగిన వ్యక్తి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా, సబ్ కలెక్టర్ గా రాఘవేంద్ర మీనా**

**జిల్లాకు చేసిన సేవలు ఎనలేనివి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 పల్లె వెలుగు:** జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా పని చేసి పరిశ్రమల డైరెక్టర్ గా, బదిలీ పై ఢిల్లీకి వెళ్తున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేసిన సేవలు ఎనలేనివి అని, జిల్లాలో సమర్థవంత%శీ%గా పనిచేశారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కొనియాడారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరిశ్రమల డైరెక్టర్ గా, గా బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్, బదిలీపై ఢిల్లీకి వెళ్తున్న రాఘవేంద్ర మీనా కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మున్సిపల్ కమిషనర్ మౌర్య, డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాయింట్ కలెక్టర్ మంచి మనసున్న వ్యక్తి అని, వారు సమర్థవంతంగా జాయింట్ కలెక్టర్ గా తమ బాధ్యతలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్లిష్టమైన తిరుపతి జిల్లా లో రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యల పై పరిష్కార దిశగా %శ్రీ%ఎంతో క ృషి చేశారని తెలిపారు. కష్టపడ్డారని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ఎక్కడ ఎక్కువ మంది లబ్ధి పొందుతారు అలాంటి విషయాలపై క్షుణ?ంగా పరిశీలించి పరిష్కారం చూపారని తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర విఐపి లు జిల్లాకు సందర్శించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాయింట్ కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉన్నారని అన్నారు. ఫైల్స్ విషయంలో ఎలాంటి పొరపాట్లు కనిపించకుండా డ్రాఫ్టింగ్ చాలా అదుతేంగా చేశారని వాటి మీద నైపుణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. జిల్లాలో శ్రీ సిటీ, నాయుడుపేట సెజ్ , క్రిసిటీ పనులను పరిష్కరించారని తెలిపారు. ఎవరిని ఎక్కడ కూడా నొప్పించకుండా చాలా మెచ్యూరిటీ లెవెల్ లో జిల్లాలో పనిచేశారని ఎలాంటి కల్మషం లేని వ్యక్తి అని తెలిపారు. పిజి ఆర్ ఎస్ కు సంబంధించి అర్జిదారుల ఇంటి వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప దయగల వ్యక్తి అని తెలిపారు. వారి పనితీరును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పరిశ్రమల డైరెక్టర్ గా పదవి రావడం చాలా గొప్ప విషయం అని ఇరువురికి అంతా మంచి జరగాలని కోరుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నేను జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ గారు ఎంతో సపోర్టుగా ఉండి సూచనలు, సలహాలు ఇచ్చి నాయకత్వంతో ముందుకు నడిపించారని, కలెక్టర్ గారికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతి జిల్లా వంటి క్లిష్టమైన జిల్లా అని చాలా ఛాలెంజ్ గా తీసుకొని ఈ జిల్లాలో పనిచేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, మ్యుటేషన్, రైల్వే, నేషనల్ హైవే పెండింగ్ పనులకు సంబంధించిన అన్ని విషయాలలో సమర్థవంతంగా పనిచేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా తోడ్పాటును అందించారని వారందరికీ కూడా పేరుపేరునా క ృతజ్ఞతలు అని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమలు చాలా ప్రాధాన్యత ఉందని వాటికి సంబంధించిన వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఏపీఐఐసీ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, 22%ూ% ముఖ్యమైన పెండింగ్ పనులను కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అన్ని సకాలంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మన్ననలు జాయింట్ కలెక్టర్ గారు పొందడం జరిగిందన్నారు. రైల్వే, నేషనల్ హైవే కి సంబంధించిన పనులలో జాయింట్ కలెక్టర్ స్థాయిలో ప్రతి రికార్డులను క్షుణ?ంగా పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో వచ్చే ప్రతి అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి, అర్జీ దారులతో ఆత్మీయగా సమస్యలు విని పరిష్కారం చేశారని అన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్, గూడూరు సబ్ కలెక్టర్ దంపతులను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఓ, ఆర్డీవోలు, తాసిల్దార్లు, పలువురు అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, తాసిల్దారులు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.




## రేపు ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 14, పల్లె వెలుగు** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో సభను ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేద్దామని ఆళ్లగడ్డ తాలూకా కోఆర్డినేటర్ ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, కో- కోఆర్డినేటర్ బుచి రాంప్రసాద్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, రెగ్యులర్ అబ్జర్వర్ పీవీ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లతో, ఆళ్లగడ్డ తాలూకాలోని 6 మండలాల కన్వీనర్లతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయుతకు ప్రణాళికను చర్చించారు. అనంతరం సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, బూచి రాంప్రసాద్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, ఆళ్లగడ్డ అబ్జర్వర్ పివి పవన్ కుమార్ రెడ్డి లను శాలువా, బొకే లతో సన్మానించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com